

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


**రోహిత్, కోహ్లీల ఎఫెక్ట్... మారనున్న నిబంధనలు!**





సంపుటి : 14 | సంచిక : 30 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 29-01-2026 | పేజీలు :12 | వెల :03/-


## పోక్సో కేసులో నిందితులను తప్పించాలని చూస్తున్న పోలీసులు

- ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టిన ప్రజా సంఘాలు.
- బాధిత తల్లిదండ్రులపై పెరిగిన రాజకీయ ఒత్తిళ్లు .
- రాజీ కావాలని ప్రయత్నం చేస్తున్న పోలీసులు.
- పొక్స్ కేసు నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్న కోడుమూరు సీఐ,గూడూరు ఎస్సై,




**ఆదోని (పల్లె వెలుగు):-**
ఈరోజు కర్నూలు కలెక్టర్ కార్యాలయం గాంధీ ముందు ఫోక్సో కేసు బాధిత కుటుంబ సభ్యులు మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగినది. కర్నూలు జిల్లా, గూడూరు మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన 15 సంవత్సరాల వయసు కలిగిన కురువ సామాజిక వర్గానికి చెందిన 10వ తరగతి చదువుతున్న మైనర్ బాలిక ను బోయ సామాజిక వర్గానికి చెందిన బోయ హరికృష్ణ మరియు అతని స్నేహితులు బోయ తిరుమలేష్, బోయ లక్ష్మన్న, బోయ శివ, బోయ జయపాల్ అలియాస్ పవన్ ల సహకారం తో ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి అన్నవరం దేవస్థానం నందు వివాహం చేసుకొని శరీరకంగా మానసికంగా వేదనకు గురి చేయడం జరిగినది. ఇదే విషయంపై గూడూరు పోలీస్ స్టేషన్ నందు 18 -01 -2026న క్రైమ్ నెంబర్ 7/2026 మిస్సింగ్ కేసుగా నమోదు చేయడం జరిగినది, బోయ హరికృష్ణ స్నేహితుల ద్వారా సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు 20-01- 2026న గూడూరు పోలీస్ స్టేషన్ తీసుకురావడం


మిగతా 8 లో .....


## 1977లో విమాన ప్రమాదం -ప్రాణాలతో బయటపడ్డ మాజీ ప్రధాని

- తృటిలో తప్పించుకున్న మొరార్జీ దేశాయ్..




**(పల్లె వెలుగు):**
మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ బుధవారం ఉదయం చోటుచేసుకున్న విమాన ప్రమాదంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. ప్రైవేట్ జెట్‌లో పబ్లిక్ మీటింగ్‌కు వెళుతుండగా బారామతి వద్ద విమానం కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో ఆయనతో పాటు మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. గతంలో దేశానికి చెందిన ప్రముఖ నాయకులు పలువురు విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. సంజయ్ గాంధీ, మాధవ్‌రావ్ సింధియా, విజయ్ రూపానీ, వైఎస్ రాజశేఖరెడ్డి విమాన ప్రమాదంలో చనిపోయారు. వీరందరికీ భిన్నంగా.. అందర్నీ ఆశ్చర్యపరిచేలా..1977లో జరిగిన భారీ విమాన ప్రమాదంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ ప్రాణాలతో బయటపడ్డారు. 1977 నవంబర్ 4వ తేదీన అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్ ప్రయాణిస్తున్న 'టుపోలెవ్ టు 124' విమానం ప్రమాదానికి గురైంది. అస్సాం, జోర్హాట్ జిల్లాలోని పొలాల్లో కుప్పకూలింది. ఢిల్లీలోని పాలమ్ ఎయిర్‌పోర్టు నుంచి జోర్హాట్ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. నవంబర్ 4వ తేదీ రోజు సాయంత్రం విమానం జోర్హాట్‌లోని రన్‌వేపై ల్యాండ్ అవుతోంది. అయితే, ఆల్టిట్యూట్ సమస్య కారణంగా ల్యాండ్ కావాల్సిన విమానం గాల్లోకి లేచింది. భారీ శబ్దం చేస్తూ ఎయిర్‌స్ట్రిప్‌కు చాలా దూరంగా వెళ్లిపోయింది. వరి పొలంలో కూలిపోయింది. కాక్‌పిట్ పూర్తిగా బాడీనుంచి విరిగిపోయింది.



## శ్రీవారి హుండీల ఆదాయం రూ.2.24 కోట్లు

**ద్వారకాతిరుమల, జనవరి28**
ద్వారకాతిరుమల చిన వెంకన్నకు హుండీల సొమ్ము లెక్కింపు ద్వారా రికార్డు స్థాయి ఆదాయం లభించింది. గడచిన 20 రోజుల కాలానికి జరిగిన లెక్కింపులో చినవెంకన్నకు నగదు రూపేణా రూ.2.24 కోట్లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు. స్థానిక ప్రమోద కల్యాణమండప ఆవరణలో గురువారం అత్యంత భద్రతాఏర్పాట్ల నడుమ హుండీల సొమ్ము లెక్కింపు నిర్వహించారు. హుండీల ద్వారా లభించిన రూ.2,24,23,765 నగదుతోపాటుగా భక్తులు సమర్పించిన కానుకల రూపేణా 174గ్రాముల బంగారం, 3.594 కేజీల వెండి లభించాయన్నారు. రద్దయిన పాతనోట్లు రూ.500(5), 2000(10)తో పాటుగా విదేశీ కరెన్సీ సైతం అధికంగా లభించింది. శ్రీవారి హుండీల ద్వారా రోజుకు సగటున రూ.11.21లక్షల ఆదాయం లభించినట్లు ఈవో తెలిపారు.

## 2032లో చంద్రుడిని గ్రహశకలం ఢీకొట్టనుందా?



**(పల్లె వెలుగు):**
2032లో చంద్రుడిని గ్రహశకలం ఢీకొట్టే ఛాన్సుందా అంటే అవుననే అంటున్నారు. మరి ఇదే జరిగితే ఎలాంటి పరిణామాలు తలెత్తుతాయో ఈ కథనంలో తెలుసుకుందాం. ప్రస్తుతం శాస్త్రవేత్తలు ఓ గ్రహశకలాన్ని నిశితంగా గమనిస్తున్నారు. అది చంద్రుడిని ఢీకొట్టనుందా? ఈ ముప్పును తప్పించే మార్గం ఉందా? అనే దిశలో సమాలోచనలు జరుపుతున్నారు. ప్రస్తుతం ఖగోళ శాస్త్రజ్ఞుల దృష్టి 2024 వైఆర్4 అనే గ్రహశకలంపై నెలకొని ఉంది. ఇది చంద్రుడిని ఢీకొట్టే అవకాశం నాలుగు శాతమని శాస్త్రవేత్తలు ఇప్పటికే లెక్కగట్టారు. ఇదే జరిగితే తలెత్తే పరిణామాలపై సింగువా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఓ పరిశోధన పత్రాన్ని కూడా ప్రచురించారు. శాస్త్రవేత్తల ప్రకారం, ఈ గ్రహశకలం ఢీకొడితే భారీ విస్ఫోటనం జరుగుతుంది. హిరోషిమా అణుబాంబుకు 400 రెట్ల శక్తి విడుదల అవుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఫలితంగా చంద్రుడిపై కిలోమీటరు వ్యాసార్థంలో భారీ గొయ్యి ఏర్పడుతుంది. రెక్టర్ స్కేలుపై 5 తీవ్రతతో చంద్రుడి ఉపరితలం కంపిస్తుంది. ఈ విస్ఫోటనం కారణంగా ఎగసి పడే దుమ్మూధూళీ భూవాతావరణంలోకి కూడా ప్రవేశిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఫలితంగా భూమిపై కొన్ని చోట్ల ఉల్కాపాతం కనిపిస్తుందని, మరికొన్ని చోట్ల ఉల్కలు ఇక్కడి నిర్మాణాలను ఢీకొని ఆస్తి నష్టం కలుగజేస్తాయని చెబుతున్నారు.

## ఆధార్ కొత్త యాప్ విడుదల

- మొబైల్ నంబర్ మార్పు సులభతరం
- ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవడం వరకూ ఆధార్ అవసరం



**న్యూఢిల్లీ :**
భారతీయుల జీవితంలో ఆధార్ కేంద్రంగా మారింది. మొబైల్ ఫోన్ కనెక్షన్ పొందడం దగ్గర పడుతుంది. ఇప్పటికే ఆధార్‌ను కోట్లాది మంది భారతీయులు ఆధార్‌ను ఉపయోగిస్తున్నప్పటికీ ఉదాహరణకు ఆధార్ కార్డు పోగొట్టుకోవడం, చిరునామా, మొబైల్ నంబర్ మార్చుకోవడం వంటి సందర్భాల్లో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యల్లో చాలా వాటిని పరిష్కరించే విధంగా ఆధార్ కొత్త యాప్‌ను ఉడారు బుధవారం విడుదల చేసింది. ఈ కొత్త యాప్‌లో పొందుపర్చిన సౌకర్యాలను ఉడారు వెల్లడించింది.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ

- ఉప్పాడ సముద్ర రక్షణ గోడ ప్రతిపాదనలు
- కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు
- కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో పవన్ భేటీ
- జాతీయ విపత్తు నిర్వహణ అథారిట



**న్యూఢిల్లీ బ్యూరో:**
ఉప్పాడ సముద్ర రక్షణ గోడకు సంబంధించిన సమర్పించడానికి అవకాశం కల్పించినందుకు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని నెలకొన్న రాజకీయ అంశాలపై చర్చించినట్లు తెలిసింది. మా మధ్య అర్థవంతమైన చర్చ జరిగిందని, రాష్ట్రంలోని సమస్యలు, ప్రజలకు, పరిపాలనకు సంబంధించిన అనేక ఇతర ముఖ్యమైన విషయాలపై తాము సమగ్రంగా చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు.

## కూటమి ఎమ్మెల్యేలకు చట్టాలు వర్తించవా?

- వైసిపి ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



**అమరావతి బ్యూరో :**
మహిళలను కూటమి ఎమ్మెల్యేలు వేధిస్తున్నా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం లేదని, కనీసం కేసులు కూడా పెట్టడం లేదని వైసిపి ఎమ్మెల్సీ వరుదు కల్యాణి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై తక్షణం కేసు పెట్టాలన్నారు. బాధితురాలినే నిందితురాలిగా చేసే కుట్రలో భాగంగానే జనసేన నాయకులతో కమిటీ వేశారన్నారు. పోలీసులు, న్యాయ స్థానాలపై నమ్మకం లేక పార్టీ నాయకులతో కమిటీ వేశారా? చట్టాలను జనసేన నాయకులు పట్టించుకోరా? అని ప్రశ్నించారు. ఒక మహిళా ఉద్యోగి ఆవేదన, ఎమ్మెల్యే తప్పు చేసినట్లు కళ్లముందే ఆధారాలు కనిపిస్తుంటే ఇంకా ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. దీనిపై సిఎం, డిప్యూటీ సిఎం, హోంమంత్రి స్పందించాలన్నారు. అలాగే మంత్రి గుమ్మడి సంధ్యారాణి కొడుకుపైనా కేసు నమోదు చేయాలని కోరారు.రాష్ట్రంలో కీచక పర్వం : ఎమ్మెల్యే తాటిపర్తి రాష్ట్రంలో కీచక పర్వం సాగుతోందని వైసిపి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆరోపించారు. మహిళా ఉద్యోగిని ఎమ్మెల్యే వేధించినా పట్టించుకోవడం లేదని అన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 29-01-2026

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

సహాయనిది పేదలకు ఓ వరం. మహేష్ యాదవ్,సీనియర్ జర్నలిస్ట్.





**ఆదోని (పల్లె వెలుగు):**
ఆదోని మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామానికి చెందిన హజారి రామ్ సింగ్ భార్య హజారి సునీత భాయి అనారోగ్య కారణం వల్ల కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ఈ విషయాన్ని రామ్ సింగ్ నెట్టేకల్ టిడిపి సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ దృష్టికి తీసుకురావడంతో మహేష్ యాదవ్ వెంటనే మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు దృష్టికి తీసుకురాగా అందుకు స్పందించిన ఆయన వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కు రెఫర్ చేయడం జరిగింది. బుధవారం ఉదయం టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు చేతుల మీదుగా సుజాత బాయికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ 90,815 వేలు రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఆపదలో ఎవరున్నా కూడా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని నియోజకవర్గంలో ఉన్న ప్రజలంతా కూడా సద్వినియోగం పరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ్ సింగ్, టిడిపి యువ నాయకులు వీరారెడ్డి పాల్గొన్నారు.

# 40 వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్





స్మశానవాటికలో అంతర్గత రహదారులు నిర్మించండి టిడిపి పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప.

**ఆదోని (పల్లె వెలుగు):**
ఆదోని మున్సిపాలిటీ 40 వార్డ్ శుక్రం పేట లోని హిందూబిస్మశాన వాటిక అంతర్గత రహదారులు నిర్మించాలని తిమ్మప్ప టిడిపి పట్టణ అధ్యక్షుడు కోరుతూ అక్కడున్న ప్రాంతంలో ప్రతి ఒక్కరూ హిందూ స్మశానానికి వెళ్లాలన్నా సరైన రోడ్డు మరియు డ్రైనేజ్ లేక మొత్తం డ్రైనేజ్ వాటర్ రోడ్డుపై వచ్చి చాలా ఇబ్బంది పడుతున్నారు అయితే కొందరు వేరే దారి లేక మాసా మసీదు ముందర నుండి వెళ్తున్నారు. దీనివలన రాబోయే కాలంలో అక్కడున్న ప్రజల ఎటువంటి ఇబ్బంది పడకుండా ముందు జాగ్రత్తగా ఆదోని మున్సిపాలిటీకమిషనర్ తెలియజేసిన వెంటనే కమిషనర్ డి ఈ రామ్మూర్తి ఫోన్ చేసి వెంటనే ఆ రోడ్డు మరమ్మతుల కోసం కావాల్సిన డబ్బులను వెంటనే ఎస్టిమేట్ వేసి రాబోయే కౌన్సిల్లో పెట్టాల్సిందిగా ఆదేశాలిచ్చారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో



ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి28**
ఎమ్మిగనూరు మండలంలో వివిధ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం కోటేకల్ మరియు సొగనూరు రైతు సేవ కేంద్రంలో నిర్వహించడం అనేది ఇందులో భాగంగా అలాగే ఈ రబీ సీజన్లో మినుముల పంట సాగు చేశారు. ఈ పంటకు నల్ల జీడ ఆశించడం గమనించడమైనది. దీనివల్ల ఆకులు కుచించుకోనిపోయి చిన్నవిగా మారిపోతాయి. ఈ నల్ల జీడ నివారణకు ప్రాఫినోఫాస్ 2 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలుపుకొని, అలాగే ఈ మందు ద్రావణంలో 0.5 మిల్లీ లీటర్లు జిగురు ఒక లీటర్ నీటి కలుపుకొని పిచికారీ చేసుకోవాలి. అలాగే తెల్ల దోమ వల్ల ఆకుముడుత గమనించడమైనది. ఈ ఆకు ముడుత నివారణకు డైఫిన్ థు రియాన్ 1.5 గ్రాములు ఒక లీటర్ ని కలుపుకొని పిచికారి చేసుకోవాలి. అలాగే గూడు మరియు తెల్ల దోమ నివారణకు డైఫిన్ థురియాన్ మరియు బైఫెన్ థురియాన్ 1.25 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలుపుకొని పిచికారీ చేసుకోవాలి. ఈ కార్యక్రమానికి శోభనూరు గ్రామ అధ్యక్షుడు జగదీష్, రాఘవేంద్ర, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గౌస్ పీర్, కోటేకల్ గ్రామ అధ్యక్షుడు, నాగరాజు రైతులు ,నరసింహుడు ఖవశీ లు ,ఋఖు మౌనిక మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానం ఆవరణములో అన్న ప్రసాద వితరణ



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
ప్రధమనందీశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలోని అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ప్రాంగణంలో నూతనంగా 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో షెడ్డు నిర్మాణం కోసం ఈరోజు అనగా బుధవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ఐరన్ స్తంభాలు నిలబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి, ఏ వి ఆర్ కళాశాల అధినేత వెంకట్రాంరెడ్డి, పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడుసిద్ధం శివరాం, 12వ వార్డ్ కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్, ఆర్యవైశ్య జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు శ్యాంసుందర్ గుప్తా, భూపనపాడు సంజీవ్ కుమార్, అన్న ప్రసాద వితరణ సమితి సభ్యులు రామశివారెడ్డి, ఆచారి, మహారాజ్, శేఖర్ రెడ్డి, నారపరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, బొల్లెద్దుల నరసింహులు, నిమ్మకాయ ల సుధాకర్, దేవస్థానం అధికారి చంద్రుడు, కూరగాయల వ్యాపారి ప్రసాద, దేవాస్థానం కమిటీ చైర్మన్ చలం బాబు, సభ్యులు కృష్ణారెడ్డి, రాంపుల్లయ, నాగరాజు, మనిషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మరియు సంజీవ కుమారులు షెడ్డు నిర్మాణానికి వారి వంతు సహాయ సహకారాలు అందించారు.. మార్చి నెల లో వచ్చేటువంటి సంకట చతుర్థి రోజున న వినాయక స్వామి పూజలు మొదలు చేస్తామని ప్రధమ నందీశ్వర స్వామి దేవస్థానంలో సంకట చతుర్థి పూజలు చేసే మహిళలకు పూజలు అనంతరం అన్న ప్రసాద సమితి ఆధ్వర్యంలో అల్పాహార వితరణ కార్యక్రమం ఉంటుందని దేవస్థానం చైర్మన్ చలం బాబు తెలిపారు.



# 4 లేబర్ కోడ్లతో జర్నలిస్టుల హక్కులకు ముప్పు..!

-ఉద్యోగ భద్రత, వేతన రక్షణలు దెబ్బతినే ప్రమాదం

**కర్నూలు. జనవరి 28 (పల్లె వెలుగు )**
:దేశంలో కార్మిక చట్టాలను సరళీకరించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు జర్నలిస్టుల హక్కులకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ కొండప్ప, జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, జిల్లా అధ్యక్షుడు ఈ. ఎన్.రాజు అన్నారు. ఫిబ్రవరి 12 న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం కోరుతూ.. నగరంలోని ఎస్టియూ భవన్ లో చేపట్టిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇప్పటి వరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో వేతన కోడ్, సామాజిక భద్రత కోడ్, ఉద్యోగ భద్రత మరియు సేవా పరిస్థితుల కోడ్,ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ అనే నాలుగు చట్టాలను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ కోడ్ల అమలుతో 1955 వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టం నిర్వీర్యం అయ్యే పరిస్థితి నెలకొనిందని జర్నలిస్టులు చెబుతున్నారు. ప్రత్యేకంగా జర్నలిస్టులకు ఉన్న వేతన భద్రత, పని గంటల పరిమితి, ఉద్యోగ రక్షణ వంటి అంశాలు బలహీనపడే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. మజితియా వేజ్ బోర్డు వంటి వ్యవస్థలు అమలుకాకపోవడం వల్ల, వేతనాలను యాజమాన్యమే నిర్ణయించే అవకాశం పెరుగుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. అలాగే కాంట్రాక్ట్, ఫ్రీలాన్స్, స్ట్రింగర్ జర్నలిస్టులకు సామాజిక భద్రత స్పష్టంగా లేకపోవడం మరో ప్రధాన సమస్యగా



మారింది.ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ ద్వారా సమ్మె హక్కుపై ఆంక్షలు, యూనియన్ కార్యకలాపాలపై నియంత్రణ పెరగడం వల్ల జర్నలిస్టుల స్వరం నలిగిపోతుందన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేక చట్టాన్ని కొనసాగించాలని, లేబర్ కోడ్లలో మీడియా రంగానికి ప్రత్యేక రక్షణలు కల్పించాలని డిమాండ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇంతియాజ్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# బెలుమ్ గ్రామంలో టిడిపి నేత మృతి పరామర్శించిన ఇటిక్యాల బాలిరెడ్డి

**కొలిమిగుండ్ల( పల్లె వెలుగు న్యూస్ )రిపోర్టర్ మహేష్ :-**
కొలిమిగుండ్ల మండలం బెలూమ్ గ్రామానికి చెందిన బంగి హుస్సేనయ్య అను వ్యక్తి హాస్పిటల్లో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగినది. అది తెలిసిన ఇటిక్యాల బాలిరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకుడు ఈరోజు బెలూమ్ గ్రామానికి బంగి హుస్సేనయ్య ఇంటికి వెళ్లి బంగి హుస్సేనయ్య ఫోటోకు పూలదండ వేసి నివాళులర్పించి అక్కడ ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, హుస్సేనయ్య చనిపోవడం మాకు మా పార్టీకి తీరని లోటు అని మీ కుటుంబానికి చాలా తీరనిలోటు అని బాలిరెడ్డి బాధపడడం జరిగినది. వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ తరపున మేము అండగా ఉంటాము మీకు ఏం అవసరమైన కూడా మేము ఉన్నామని మరవద్దు, ఏ సమయంలోనైనా మీకు కష్టం వచ్చింది అంటే సహకరించడానికి అందుబాటులో ఉంటామని చెప్పి కుటుంబ సభ్యులకు ధైర్యం ఇవ్వడం జరిగినది.



తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

# ఎస్పీ ఆదేశాల మేరకు వాహనదారులకు విన్నుత అవగాహన కార్యక్రమం







ట్రాఫిక్ సిఐ చాంద్ బాషా.

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**
నంద్యాల జిల్లాలో ఎస్పీ సునీల్ షోరాణ్ , ఎఎస్పీ యుగంధర్ బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ సి.ఐ చాంద్ బాష వాహనదారులకు వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే జరగబోయే పరిణామాలను ఎల్.ఈ.డి స్క్రీన్ ద్వారా నంద్యాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ట్రాపిక్ సి.ఐ.ఈ సందర్భంగా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీసులో భాగంగా వాహనదారుల క్షేమం కొరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సి. ఐ తెలిపారు. రోడ్డు ప్రమాదం వలన ప్రాణాలు కోల్పోతే కుటుంబ ఆర్థిక పరిస్థితిలు ఎలా ఉంటాయో ముందుగా అవగాహన కల్పించి ప్రమాదాలు జరగకుండా చూడాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ట్రాఫిక్ సి. ఐ. చాంద్ బాష వాహనదారులకు తెలిపారు.

# నంద్యాల లో ఏప్రిల్ 17,18,19 తేదీలలో సీఐటీయూ 17 వ రాష్ట్ర మహాసభలు

## ఫిబ్రవరి 12 న సమ్మె ను జయప్రదం చేయాండి.




**మల్లీ వెలుగు నంద్యాల రూరల్.**
నంద్యాల జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 17,18,19 తేదీలలో సీఐటీయూ రాష్ట్ర 17 వ మహాసభలను నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్,నరసింగరావు తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్రలోని వివిధ జిల్లాల నుండి దాదాపు 500 మంది ప్రతినిధులు పాల్గొని 3 రోజుల పాటు చర్చల్లో పాల్గొంటారని తెలిపారు.నంద్యాల కు వచ్చిన ఆయన బుధవారం నంద్యాల సీఐటీయూ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి కే. ధనలక్ష్మి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. ఏసు రత్నం, ఏ. నాగరాజు సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఓబులులతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరసింగ రావు మాట్లాడుతూ 17 వ రాష్ట్ర మహాసభలకు ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. కార్మిక వర్గం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఎప్పుడు లేనివిదంగా కార్మిక వర్గం పైన దాడి జరుగుతుందని, కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హరించివేస్తున్నారు అని వంద ఏళ్లుగా పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రం రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందన్నారు.ఈ కోడ్ ల వలన వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గం ఫ్యాక్టరీ యజమానులకు బానిసలుగా మారబోతున్నారని ఆరోపించారు. కార్మికుల వేతన చట్టం ప్రకారం ప్రస్తుత ధరలకు అనుగుణంగా కార్మికుల కుటుంబ అవసరాల కు అనుగుణంగా వేతనాలు పెంచాల్సి ఉండగా ఆ వేతన వ్యవస్థనే నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. గిగ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించడంలోనూ, వారికీ భద్రత కల్పించడంలోనూ ప్రభుత్వాలు శ్రద్ద చూపడంలేదన్నారు.అంగన్వాడీ, ఆశా వంటి స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి వారికీ కనీస వేతనాలు పెంచడం లేదన్నారు. భవన నిర్మాణం రంగంలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు సెస్ ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉండగా సెస్ నే ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు. నంద్యాలో ఏప్రిల్ నెలలో 17,18,19 తేదీలలో జరుగబోయో రాష్ట్ర మహాసభల్లో వీటన్నిటిపైన చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ను రూపొందిస్తామని అయన తెలిపారు. ఫిబ్రవరి 12 న సమ్మె ను జయప్రదం చేయాండి. లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 న సమ్మె ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్,నరసింగరావు కార్మికులకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సి హెచ్ నరసింగ రావు మాట్లాడుతూ 100 ఏళ్ల కిందట పోరాడి సాధించుకున్న పనిగంటల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఫ్యాక్టరీ యాజమాన్యలకు అనుకూలంగా ఉండేలా, కార్మికుల శ్రమను దోచుకోవడానికి వీలుగా 4 లేబర్ కోడ్ లను నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిందన్నారు.అనంతరం సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు కోసం స్కీమ్ వర్కర్లను నియమిస్తే రాష్టంలో వారిని అనేక కార్యక్రమాలకు ఇష్టం వచ్చినట్లు ఊయోగించుకుంటూ వెట్టి చాకిరీ చేయిస్తుందని ఆరోపించారు. స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతనాలు అమలు చేయడంలడని ఆమె అన్నారు. ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించే విధానానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తిలోదకాలు ఇస్తున్నారన్నారు.కార్మికుల హక్కులను హరించి వేసే ప్రభుత్వం విధానాలపై ఫిబ్రవరి 12 న జరిగే సమ్మెలో కార్మిక, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆమె కోరారు. విలేకర్ల సమావేశంలో జిల్లా కార్యదర్శి నాగరాజు రాష్టంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాట్రాక్టు ఉద్యోగులను, కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. జిల్లాలో సిమెంట్ పరిశ్రమలు అధికంగా ఉన్నాయని వాటిలో పని చేసే కార్మికులకు భద్రత కల్పించి, కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రోడ్డు సేఫ్టీ బిల్లు పేరుతో డ్రైవర్లను, ఆటో కార్మికులను ప్రభుత్వం వేదించడం మానుకోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దర్శనం. లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు కే ఎం డి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రైవర్లు క్లీనర్ల కు వైద్య శిబిరం







**నంద్యాల బ్యూరో. జనవరి 28 (పల్లె వెలుగు ):**
నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల మరియు శాంతిరామ్ గ్రూప్ కింద ఉన్న ఇతర సంస్థల డ్రైవర్లు మరియు క్లీనర్ల కోసం సమగ్ర వైద్య శిబిరం నిర్వహించబడింది. విద్యార్థులు మరియు అధ్యాపకుల రవాణాకు బాధ్యత వహించే వారి భద్రత మరియు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అశోక్ లేలాండ్ మరియు శాంతిరామ్ జనరల్ హాస్పిటల్ సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించాయి.రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మార్గదర్శకాలు మరియు సూచనల ప్రకారం శిబిరంలో వివిధ ముఖ్యమైన వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. వీటిలో కంటి పరీక్షలు, రక్తంలో చక్కెర మరియు మధుమేహం పరీక్షలు, ఈసిజీ మరియు రక్తపోటు పరీక్షలు ఉన్నాయి. డ్రైవర్లు మరియు క్లీనర్లు మంచి ఆరోగ్యాన్ని కాపాడుకునేలా చూడటం ఈ చొరవ లక్ష్యం, ఇది రోజువారీ ప్రయాణిస్తున్న విద్యార్థులు మరియు సిబ్బంది భద్రతకు చాలా ముఖ్యమైనది.ఈ సందర్భంగా అశోక్ లేలాండ్ బ్రాంచ్ మేనేజర్ హెచ్. సాదిక్ వలి మాట్లాడుతూ, రవాణా సిబ్బందికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. సేల్స్ మేనేజర్ మధుసూధన్ (కర్నూలు) కూడా సమావేశంలో ప్రసంగిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో మరియు సురక్షితమైన రవాణాను నిర్ధారించడంలో నివారణ ఆరోగ్య సంరక్షణ కీలక పాత్ర పోషిస్తుందని నొక్కి చెప్పారు.దాదాపు 150 మంది డ్రైవర్లు మరియు క్లీనర్లు వైద్య శిబిరంలో చురుకుగా పాల్గొన్నారు మరియు అందించిన ఉచిత ఆరోగ్య సేవల నుండి ప్రయోజనం పొందారు. ఈ కార్యక్రమాన్ని ఇన్స్టిట్యూట్ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జ్ హర్ష వర్ధన్ నిర్వహించారు, వారు ఏర్పాట్లను సమర్థవంతంగా సమన్వయం చేశారు.శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుబ్రమణ్యం, పాల్గొన్న వారిని ఉద్దేశించి ప్రసంగించారు మరియు శిబిరాన్ని సులభతరం చేసినందుకు శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది భద్రతను నిర్ధారించడంలో ఇటువంటి వైద్య శిబిరాలు చాలా ముఖ్యమైనవని ఆయన పేర్కొన్నారు మరియు అశోక్ లేలాండ్ మరియు శాంతిరామ్ జనరల్ హాస్పిటల్ వారి సామాజిక బాధ్యత మరియు మద్దతును ప్రశంసించారు.పాల్గొనేవారి నుండి సానుకూల స్పందనతో శిబిరం విజయవంతంగా ముగిసింది, భద్రత, ఆరోగ్యం మరియు సమాజ సంక్షేమం పట్ల సంస్థ యొక్క నిబద్ధతను బలోపేతం చేసింది.

# వార్డెన్లు వసతి గృహ విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలి

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి.

### ప్రభుత్వ మైనార్టీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
వసతి గృహాలలో నివసిస్తున్న విద్యార్థులను వార్డెన్లు, సిబ్బంది తమ సొంత బిడ్డల్లా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా సూచించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న ప్రభుత్వ మైనార్టీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వసతులు, పరిశుభ్రత, భోజన నాణ్యత, విద్యార్థుల సంక్షేమంపై సమగ్రంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, ఆ నిధులు సద్వినియోగం కావాలంటే మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. టాయిలెట్లు, బాత్రూంలను ప్రతిరోజూ శుభ్రపరిచి పారిశుధ్య లోపాలు లేకుండా చూడాలని తెలిపారు. వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థుల సంఖ్య, వారి విద్యాభ్యాసం, వసతులపై హాస్టల్ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్, వారు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చున్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా చదువులో ప్రతిభ కనబరచాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి పాఠశాలకు హాజరుకావాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో వసతి గృహ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రమించి, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి




**మహానంది, పల్లె వెలుగు**
పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మహానందిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు డీఈవో దుస్తులు, బూట్లు, పుస్తకాలు, బెల్టులు అందజేశారు. అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డీఈవో మాట్లాడుతూ. విద్యార్థులందరూ రాబోయే పదో పదో తరగతి పరీక్షల్లో చక్కగా రాసి వంద శాతం ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులందరూ కష్టపడి చదివేలా ప్రోత్సహించాలనిఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

4
పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
గురువారం 29-01-2026

# కార్యకర్తల కుటుంబాలకు అండగా కాటసాని రామభూపాల్ రెడ్డి

**కరెంటు షాక్‌తో గాయపడిన బాలుడిని, అనారోగ్యంతో ఉన్న వృద్ధురాలిని పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో.
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన కల్లూరు అర్బన్ మరియు కర్నూలు నగరంలోని ఆస్పత్రిలో బాధితులను పరామర్శించారు. బాలుడు అఖిల్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా..కల్లూరు అర్బన్ 19వ వార్డు గణేష్ నగర్‌కు చెందిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త ఎరుకల నాగరాజు కుమారుడు అఖిల్, ఇటీవల రేగి పండ్ల కోసం వెళ్లి ప్రమాదవశాత్తూ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అఖిల్‌ను, వారి కుటుంబ సభ్యులను కాటసాని రామభూపాల్ రెడ్డి పరామర్శించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆస్పత్రిలో అచ్చమ్మకు పరామర్శ అనంతరం, గడివేముల మండలం మంచాలకట్ట గ్రామానికి చెందిన పార్టీ నాయకులు అనిల్ కుమార్ రెడ్డి నాయనమ్మ అచ్చమ్మ బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై కర్నూలులోని విజయ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాటసాని ఆస్పత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి, అందుతున్న చికిత్స గురించి ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ పరామర్శ కార్యక్రమాల్లో స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జరిగిన సాంస్కృతిక ప్రదర్శనపై ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీల ఐక్య వేదిక తీవ్ర ఆందోళన మరియు ఖండన

**జిల్లా కలెక్టర్ హామీ.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
నంద్యాల జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీల ఐక్య వేదిక తరపున, 2026 జనవరి 26న జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ అధికారిక వేడుకల సందర్భంగా జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలో ఒక భాగంలో (డ్రామా రూపకం) పిల్లల మనసులపై పక్షపాత దృక్పథాలను నాటే అవకాశం ఉన్నట్లు గమనించాము. ఈ ప్రదర్శన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ, జిల్లా ఎస్పీ సమక్షంలో జరిగింది. ఇలాంటి చిత్రణలను తీవ్రంగా ఖండిస్తూ మరియు ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ రోజు జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేశాము.ప్రదర్శనలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ బలగాలు మరియు ఛత్రపతి శివాజీ మహారాజ్ మధ్య జరిగిన చారిత్రక యుద్ధాన్ని నాటకీకరించారు. ఆకుపచ్చ జెండాలు, దుస్తులు మరియు కాషాయ జెండాలు, దుస్తుల ద్వారా ఒక వర్గాన్ని విరోధిగా చిత్రీకరించిన తీరు, సుమారు 400 మంది పిల్లలు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో బాలల మనసులపై పక్షపాత దృక్పథాలను నాటే అవకాశం ఉందని మేము ఆందోళన వ్యక్తం చేశాము అన్నారు. గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ విలువలైన ఐక్యత, సమానత్వం, సౌభ్రాతృత్వం మరియు లౌకికవాదాన్ని ప్రోత్సహించాల్సిన సందర్భంలో, ఇలాంటి చిత్రణలు జాతీయ సామరస్యానికి విరుద్ధంగా ఉండవచ్చని మా అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ..నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా , గౌరవాధ్యక్షులు ఎస్ ఎండి అబులైస్ , నంద్యాల జిల్లా ఎస్డిపిఐ అధ్యక్షులు ఎజాజ్ హుస్సేన్ , ఆర్ పీ ఎస్ అధ్యక్షులు శ్రీనివాసులు , వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు ఆన్సర్ , క్రిస్టియన్ జేఏసీ ప్రభు నైవేద్యం , అంబేద్కర్ యువత మున్నా , జకీఉల్లా , జగదీష్ , హనీఫ్ ఏకస్వరంగా మాట్లాడారు: “పాఠశాల పిల్లల ముందు జరిగిన కార్యక్రమంలో పక్షపాత దృక్పథాలను ప్రేరేపించే సాంస్కృతిక చిత్రణలు రాజ్యాంగ ఆదర్శాలకు విరుద్ధంగా ఉందని తెలిపారు. ఇలాంటివి భవిష్యత్ తరాలలో సామరస్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని తెలిపారు.” “గత చరిత్రను నేటి రాజకీయ దృక్పథంతో చూడరాదుఅన్నారు. చరిత్రను నిష్పక్షపాతంగా చూడాలిమత యుద్ధాలుగా కాకుండా రాజకీయ సంఘర్షణలుగా పిల్లల మనసులలో విద్వేష బీజాలు వేయడం సామాజిక సామరస్యానికి హానికరం అన్నారు.” “గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల్లో రాజ్యాంగ విలువలను బలోపేతం చేసే థీమ్‌లు మాత్రమే ఉండాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధులు, డా. బి.ఆర్. అంబేద్కర్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, టిపు సుల్తాన్, అష్ఫాకుల్లాఖాన్, రామ్ విలాస్ బిస్మిల్ వంటి నాయకుల ఆదర్శాలను హైలైట్ చేయాలని కోరారు.”జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ మా వినతిని శ్రద్ధగా విని, ఇకముందు ఇటువంటి పొరపాట్లు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్ కార్యక్రమాల్లో రాజ్యాంగ విలువలు, జాతీయ ఐక్యత, లౌకికవాదం ప్రోత్సహించేలా చూడాలని కోరుతున్నాము అన్నారు.ఈ సందర్భంగా అన్ని సమాజాల మధ్య సామరస్యం, లౌకికవాదం బలోపేతం కావాలని ఐక్య వేదిక కోరుతోందని తెలిపారు. భారతదేశ రాజ్యాంగ ఆదర్శాలకు అనుగుణంగా అందరూ కలిసి పనిచేద్దాం అని తెలిపారు.

# అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత, సమయపాలన తప్పనిసరి







**ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్. అన్న క్యాంటీన్‌లో టోకెన్ తీసుకొని భోజనం చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతను కట్టుదిట్టంగా పాటిస్తూ, నిర్ణీత సమయానికి భోజన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది, భోజనశాల, ఆహార తయారీ విధానం, పరిశుభ్రత నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లు పేదలు, కార్మికులు, దినసరి వేతనదారులకు ఉద్దేశించిన సంక్షేమ కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ క్యాంటీన్లలో ఉదయం అల్పాహారంగా ఇడ్లీ, పూరి, ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబార్ లను కేవలం రూ.5 లకే అందించడంతో పాటు, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనంగా అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి తప్పనిసరిగా అందించాలన్నారు. అన్న క్యాంటీన్లను నిత్యం శుభ్రపరుస్తూ, పరిశుభ్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భోజనం చేసిన వెంటనే ప్లేట్లు, గ్లాసులు తదితర పాత్రలను శుభ్రపరచడంతో పాటు, వంటగది పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా అన్న క్యాంటీన్‌లో టోకెన్ తీసుకొని భోజనం చేసి, భోజన నాణ్యత, రుచి, సమయపాలనపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆహార పట్టికలు, రిజిస్టర్లు తదితర రికార్డులను పరిశీలించి, లోపాలు లేకుండా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

# మహానంది క్షేత్రానికి విరాళం



మహానంది, పల్లె వెలుగు
మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి, గో సంరక్షణకు భక్తుడు విరాళం అందజేసినట్లు ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఈవో మాట్లాడుతూ..గడివేముల మండలం మంచాలకట్ట గ్రామానికి చెందిన కె. సత్యనారాయణ శెట్టి నిత్యాన్నదానానికి రూ. లక్ష, గో సంరక్షణ నిధికి రూ.50 వేలు విరాళంగా అందజేసినట్లు తెలిపారు. దాతను అభినందించి, స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, బాండు, ప్రసాదాలు అందజేశారు.

# ఓంకార పుణ్యక్షేత్రంలో బహిరంగ వేలం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 28 :
బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార సిద్దేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో బుధవారం వేలం పాటలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి నాగప్రసాద్ తెలిపారు. పుణ్యక్షేత్రంలో పాదరక్షలు భద్రపరచుకోవడానికి టెంకాయలు అమ్ముకునేందుకు గాను బహిరంగ వేలం పాటలను నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ నుండి 2027 సంవత్సరం మహాశివరాత్రి ప్రారంభమయ్యే ఐదు రోజుల ముందు వరకు కవులు కాలం ఉంటుందని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో వేలంపాటలు జరుగుతాయని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వ్యక్తులు పదివేల రూపాయలను డిపాజిట్లు చెల్లించి వేలం దక్కించుకున్న పిదప పూర్తి పైకాన్ని చెల్లించాలని లేనిపక్షంలో వేలాన్ని రద్దు చేస్తామని ఈవో నాగప్రసాద్ పేర్కొన్నారు.

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించాలి

**డిడిసి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





పల్లె వెలుగు నంద్యాల.
డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వైద్యాధికారులకు సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కలెక్టరేట్లోని తమ ఛాంబర్ నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ స్కీం కింద వైద్యాధికారులతో డిడిసి(జిల్లా డిసిప్లైనరీ కమిటీ) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా వైద్య అభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుంచి ఎలాంటి డబ్బులు వసూలు చేయరాదని అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలన్నారు. అలా చేయని యెడల పదింతల వరకు అపరాధ రుసు విధించడం తోపాటు ఆసుపత్రి లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఇందులో ముఖ్యంగా కన్సల్టేషన్ చార్జీలు, ఇన్వెస్టిగేషన్ కు, ఎమర్జెన్సీ సేవలు పూర్తి ఉచితంగా అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉదయానంద,శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,మహాలక్ష్మి, కెవిఎస్ మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఉత్సవ విగ్రహాలు -విద్యా కమిటీ చైర్మన్ లు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 28:**



విద్యా కమిటీ చైర్మన్ ల పదవులు వారికి అలంకారప్రాయంగా మారాయి. పాఠశాల ల అభివృద్ధి విషయంలో పాలు పంచుకోవాల్సిన విద్యా కమిటీ చైర్మన్లు ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యారు. పాఠశాలలలో విద్యా అవకాశాలు మెరుగుపడేందుకుగాను వసతులు సమకూర్చుకునేందుకు గాను విద్యా కమిటీలు పాలు పంచుకుంటాయన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో విద్యా కమిటీలను నియమించింది. ఈ సాంప్రదాయం గత వైసిపి ప్రభుత్వం హయాంలో కూడా జరిగింది. 2024 ఆగస్టు నెలలో కూటమి ప్రభుత్వం విద్యా కమిటీల ఏర్పాటుకు పూనుకొంది. అప్పట్లో జరిగిన ఈ ఎన్నికలను వైసిపి ప్రభుత్వం బహిష్కరించింది. ఎలాంటి కోరం లేకుండానే తమకు అనుకూలమైన వ్యక్తులను పాఠశాలల్లో అధికార పార్టీకి చెందిన నాయకులు చైర్మన్ లను నియమించుకున్నారు. పాఠశాల మేనేజ్ కమిటీలో ఒక్కో తరగతికి ఒక ఎస్సీ మహిళ ఒక బీసీ మహిళ తోపాటు మరొకరిని సభ్యుల చొప్పున ఐదు తరగతులకు సంబంధించి 15 మంది సభ్యులను ఎన్నుకుంటారు 15 మంది సభ్యులలో ఒకరిని చైర్మన్గా ను మరొకరిని వైస్ చైర్మన్ గాను ఎన్నుకుంటారు చైర్మన్ గా ఎన్నిక కాబడిన వ్యక్తికి సంబంధించిన పిల్లలు ఆ పాఠశాలలో చదువుతూ ఉంటేనే చైర్మన్కు అర్హత పొందుతారు. ఈ పాఠశాల కమిటీ మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించాలి. ఆరు నెలలకు ఒకసారి పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలకు హాజరు కావాల్సి ఉంటుంది. పాఠశాల అభివృద్ధికి సంబంధించి ఎన్రోల్మెంట్ ప్రకారం 60 శాతం పిల్లలు ఉంటే పదివేల రూపాయలు 60 శాతం కంటే ఎక్కువ ఉంటే 25 వేల రూపాయలు రెండు వందల రూపాయలు ఉంటే 75 వేల రూపాయలను ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తూ ఉంది మంజూరైన నిధులు ఆ పాఠశాల అవసరాల కోసం అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది. పాఠశాల కమిటీల తీర్మానం అనంతరం పాఠశాల అవసరాల కోసం కమిటీ చైర్మన్ సంబంధిత ఉపాధ్యాయులతో జాయింట్ అకౌంట్ ను ఏర్పాటు చేసే నిబంధనలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. బండి ఆత్మకూరు మండలంలోని ఈర్నపాడు సంత జుటూరు, నారాయణపురం, లింగాపురం, సింగవరం, ఎర్రగుంట్ల,బండి ఆత్మకూరు ఉన్నత పాఠశాలలతో పాటు మండలంలోని 28 ప్రాథమిక పాఠశాలలోనూ విద్యా కమిటీల నియామకం జరిగింది. ఈ విద్య కమిటీకి రెండేళ్ల పాటు అర్హత ఉంటుంది. ఇందులో చైర్మన్ తో పాటు ముగ్గురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. బడి ఈడు గల పిల్లలను బడిలో చేర్పించడం, నెలకోసారి విద్యార్థుల విద్యా విధానం పనితీరుపై సమావేశాలు నిర్వహించడం, పిల్లలు సక్రమంగా బడికి వస్తున్నారా లేదా అన్న విషయాలపై ఉపాధ్యాయులతో చర్చించడం కమిటీ యొక్క ప్రధాన ఉద్దేశం. ఇలాంటి విషయాలలో విద్యా కమిటీ లను ఏర్పాటు చేసినప్పటికీ వారిలో ఏమాత్రం కదలిక కానీ చర్యలు కానీ లేకుండా పోయాయి. ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొన్ని గ్రామాలలో వంట మనుషులపై తమ అధికారాన్ని ప్రయోగించారు. పూట గడవని స్థితిలో ఉన్న పేద మహిళలను ఆ పనులను తప్పించి తమకు అనుకూలురుగా ఉన్న వారిని నియమించుకున్నారు అన్న విమర్శలు వినవచ్చాయి. మరి కొన్ని గ్రామాలలో స్కావెంజర్లను కూడా తొలగించే పనులకు పూనుకున్నారు. పాఠశాలల్లో కనీస వసతులను సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో విద్యా కమిటీలు ఘోరంగా విఫలమయ్యాయి. కొన్ని పాఠశాలలు ఇప్పటికీ వసతులలేమిటో కొట్టుమిట్టాడుతున్నాయి. సోమయాజుల పల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పాఠశాలలో మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేకపోవడంతో పిల్లలు చింత చెట్లను ఆసరాగా తీసుకొని బహిర్భూమిని ఉపయోగించుకుంటున్నారు. విచిత్రం ఏమిటంటే ఈ పాఠశాలకు విద్యా కమిటీ చైర్మన్ మహిళ అయినప్పటికీ ఈ విషయంలో చర్యలు తీసుకోవడం లేదు. బండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాల చుట్టూ ప్రహరి గోడ లేకపోవడంతో అక్కడ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గతంలో ఆదర్శ పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరైనప్పటికీ నిధులు లేమితో నిలిచిపోయింది. ఆదర్శ పాఠశాల కుందునదికి సమీపంలో ఉండటంతో గత ఏడాది నవంబర్ నెలలో తుఫాను ప్రభావం కారణంగా పాఠశాల చుట్టూ నీరు చేరి అటు కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పడిన వేదన వర్ణనాతీతం. పాఠశాలల్లో సరైన వసతులు లేక అందరూ అవస్థలు పడుతూ ఉంటే కొంత మంది చైర్మన్లు మాత్రం పాఠశాలలకు వచ్చి సిబ్బందిపై పెత్తనాలు చలాయిస్తూ ఉండటం విచారించదగ్గ విషయం. మరికొన్ని గ్రామాలలో అక్షర జ్ఞానం లేని వ్యక్తులను చైర్మన్లుగా నియమించటంతో వారి అజ్ఞానాన్ని ఆసరాగా తీసుకొని కొంతమంది స్కూల్ మేనేజ్మెంట్ నిధులను మింగేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. చైర్మన్లు కమిటీ సభ్యులు అలసత్వాన్ని వీడి పాఠశాలల అభివృద్ధి విషయంలో దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# గాజులపల్లెలో ప్రజలపై దోమలు దండయాత్ర







**దోమల కాట్లతో చిన్నారులు ,**
**వృద్ధులు అనారోగ్యం..**
**డెంగ్యూ, మలేరియా వ్యాధులు**
**ప్రభలుతాయని ఆందోళన..**
**ప్రజల ఆరోగ్యంపై పాలకులు,**
**అధికారులు దృష్టి సారించాలి..**
**దోమల నివారణకు చర్యలు చేపట్టాలి.**

**మహానంది, పల్లె వెలుగు**

దోమల దండయాత్రతో ప్రజలు అల్లాడిపోతున్నారు.మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో దోమల విజృంభణ పెరిగిపోయింది. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు స్వైర్య విహారం చేస్తూ, ప్రజలను కుడుతూ రోగలబారిన పడేలా చేస్తున్నాయి. ప్రజలు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దోమ కాటు నుండి తప్పించుకో లేకపోతున్నారు.గ్రామంలో వీధుల్లో డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం నిండిపోయి దోమలకు ఆవాస ఆవాసంగా మారాయి అన్నారు.రాత్రి జనానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నా పాలకులు, అధికారులకు పట్టడం లేదని మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రభలు తాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వీధివీధిలోనూ దోమలు రయ్ రయ్ మంటూ స్వైర్య విహారం చేస్తూ, ఇంట్లోకి వచ్చేస్తున్నాయి. జనం నానా అవస్థలు పడుతున్నా, అధికార యంత్రాంగం, పాలకులు పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. దోమ కాట్లతో కాళ్లు, చేతులు మండిపోతున్నాయిని వాపోతున్నారు. దోమల భయానికి సాయంత్రం 6 గంటలకే తలుపులు వేసేసుకుంటున్నారు.ప్రజలు వారి నివాసాల్లో దోమల నియంత్రణ మందులు ఎన్ని వాడుతున్నా, ఫలితాలు కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు. దోమల నివారణపై దృష్టి సారించడం లేదనే విమర్శలు గుప్పిస్తున్నారు. దోమల నివారణకు ప్రతి ఇళ్లల్లో కాయిల్స్, లిక్విడ్ సీసాలు వినియోగిస్తున్న అయినా దోమల బెడద పోవడం లేదు. చీకటి పడితే చాలు ,ఏ వార్డుకి వెళ్ళినా దోమల మోత వినిపిస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అధికారులు స్పందించి, ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# 21 లక్షల తో మైనారిటీ కాలనీకు అభివృద్ధి పనులు

## ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి.

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోనిలో మైనార్టీ కాలనికి అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి తెలిపారు. సోమవారం ఆదోని పట్టణ పరిధి లోని మైనారిటీ కాలనీకు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి మైనారిటీ కాలని లో రోడ్డు పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ మైనార్టీ కాలని ఆదోని పట్టణానికి దూరం ఉండటం తో గతంలో ఏ నాయకుడు కూడా ఈ కాలనీని పట్టించుకున్న పాపాన పోలేదని, నేను ఏరియాకు పర్యటన వచ్చిన సమయంలో ఇక్కడ పరిస్థితులను చూశానని, ఇప్పుడు దాదాపు 21 లక్షల రూ.నిధులతో రోడ్డు పనులు ప్రారంభం చేసాం.ఈ రెండు మూడు సంవత్సరాల లో ఇంకా రెండుసార్లు కొంత నిధులు తీసుకొచ్చి మైనారిటీ కాలనీకి శాశ్వత రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపాల్ చైర్మన్, మునిసిపాల్ కమీషనర్, మునిసిపాల్ ఇంజనీర్లు, కౌన్సిలర్లు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





# ఆదోనిలో కలెక్టర్ ఆకస్మిక తనికి





**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని లో ఏకీ కృత కుటుంబ సర్వే నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే.బుధవారం ఆదోని పట్టణం ఇంజనీర్స్ కాలనీలో శ్రీమతి సుభద్రమ్మ ఇంటికి వెళ్లి వారి ఏకీ కృత కుటుంబ సర్వే నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఆదోని శాసనసభ్యులు పార్థసారథి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏకీ కృత కుటుంబ సర్వే ను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ ,తహసీల్దార్ శేషఫణి , మున్సిపల్ కమిషనర్ కృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చంద్రన్న సంచార చికిత్స ద్వారా వైద్య సేవలు వినియోగించుకోవాలి - డా. జి. రాజేష్ కుమార్








**బద్వేల్, జనవరి 28 (పల్లె వెలుగు)**

తొట్టిగరి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మంత్రి సెక్టార్ మీటింగ్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డా. జి. రాజేష్ కుమార్ ప్రతి ఇండికేటర్‌ను సమగ్రంగా సమీక్షించారు. అనంతరం ఫిజియోథెరపిస్టు శరీర నొప్పులు, మోకాళ్ల నొప్పులు వంటి సమస్యలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు చంద్రన్న సంచార చికిత్స ద్వారా అందుతున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఫిజియోథెరపిస్టు సూచించిన వ్యాయామాలను ప్రతిరోజూ పాటిస్తూ ఆరోగ్యాన్ని మన చేతుల్లో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రావతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, ఫీల్డ్ లెవల్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయి బాబు గుడి నిర్మాణానికి విరాళం అందజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు నందమూరి నగర్ నందు నూతనంగా నిర్మిస్తున్న సాయి బాబు గుడి నిర్మాణానికి 5వేలు రూపాయలు ఆర్థిక సహాయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు అందజేశారు.ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ వార్డు నందు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం ఎంతో శుభ పరిణామం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు రవీంద్ర, సాయి రమేష్ బాబు, వెంకట సుబ్బయ్య, అరవింద్ బాబు, సుధాకర్, శ్రీకాంత్ తదితర కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
గురువారం 29-01-2026

# విబి జి రామ్ జీ చట్టం వద్దు ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎ చట్టం నే అమలుపరచాలి

**కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి**



**బద్వేల్గోపవరం, జనవరి 28 (పల్లె వెలుగు)**

బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం లోని బ్రాహ్మణ పల్లె గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు సాంబయ్య ఆధ్వర్యంలో విబి జీ రామ్ జి చట్టం వద్దు (ఎం జీ ఎన్ ఆర్ ఇ జీ ఏ) చట్టం అమలు పరచాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు అనంతరం ఉపాధి హామీ కూలీలతో సంతకాలు సేకరించి తీర్మానించారు ఈ కార్యక్రమంలో బద్వేల్ టౌన్ అధ్యక్షుడు నరసింహ , బద్వేల్ మండల పార్టీ సుధాకర్ రెడ్డి , కాంగ్రెస్ మహిళా నాయకురాలు సుభాన్ బీ, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 సాధించిన ఆర్ఎస్సై ని అభినందించిన

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



పోలీసు శాఖలో రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ (ఆర్ఎస్సై) గా మేడగమ్ సురేష్ రెడ్డి విధులు నిర్వహిస్తూ, ఇటీవల నిర్వహించిన ాూరాజ గ్రూప్ - 2 ఫలితాలలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఎంపికైన సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ని జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు ఎస్పీ ఆర్ఎస్సై ని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...కఠినమైన విధి నిర్వహణతో పాటు పోటీ పరీక్షలలో విజయం సాధించడం ప్రశంసనీయమన్నారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ కూడా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని ఈ విజయం ద్వారా నిరూపితమైందని పేర్కొన్నారు. ఇది ఇతర పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.భవిష్యత్తులో లక్ష్యమైన గ్రూప్ -1 ను కూడా ఇదే పట్టుదల, కృషితో సాధించాలని కర్నూలు ఎస్పీ గారు ఆకాంక్షించారు. ఆర్ఎస్సై నేపథ్యం ... ఎమ్. సురేష్ రెడ్డి 2015 లో ఆర్ఎస్సై గా పోలీసు శాఖలో చేరారు. బి.టెక్ పూర్తి చేశారు. అనంతపురం జిల్లా, తాడిపత్రి మండలం, బొందలదిన్నె గ్రామం కు చెందిన వ్యక్తి. తల్లిదండ్రులు - ఎమ్. వెంకట రామిరెడ్డి , ఎమ్. వెంకట సుబ్బమ్మ , వ్యవసాయ కుటుంబం. 2025 ఫ్రిబ్రవరి 23 న నిర్వహించిన గ్రూప్ 2 ( హాల్ టికెట్ -112003120 ) మెయిన్స్ పరీక్షలో మొత్తం 300 మార్కుల గాను 230 మార్కులు సాధించారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయం (సెక్రటెరియేట్) లో ాూూ ఉద్యోగం సాధించారు.

## అస్వస్థతతో ఆసుపత్రిలో వ్యక్తి: బంధువుల కోసం గాలింపు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



కర్నూలు నగరంలోని అలంకార్ ప్లాజా సమీపంలో బుధవారం సుమారు 30 ఏళ్ల వయస్సు కలిగిన ఒక యువకుడు అస్వస్థతకు గురై పడి ఉండగా, స్థానికులు గమనించి కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేర్పించారు. సదరు వ్యక్తి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి వివరాలు:అస్వస్థతకు గురైన వ్యక్తిని విచారించగా తన పేరు అశోక్ అని, స్వస్థలం గద్వాల అని తెలిపాడు. గత 15 ఏళ్ల క్రితం కర్నూలుకు వచ్చి, ఇక్కడే భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు సమాచారం. పోలీసుల విజ్ఞప్తి: ఈ వ్యక్తికి సంబంధించిన బంధువులు గానీ, స్నేహితులు గానీ ఎవరైనా ఉన్నట్లయితే లేదా ఎవరికైనా సమాచారం తెలిసినా వెంటనే కర్నూలు రెండవ పట్టణ సీఐని సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు. బాధితుడి ఆచూకీ తెలిసిన వారు మానవతా దృక్పథంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# విజయవాడలో దేశంలోనే తొలి మీవీజు గోల్డ్ క్లస్టర్ సందర్శన: స్వర్ణకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





విజయవాడ నగరంలో ధనాలకోట వాసు వారి నేతృత్వంలో ఏర్పాటు చేసిన శ్రీ విశ్వకర్మ గోల్డ్ స్మిత్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ క్లస్టర్ను బుధవారం రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సందర్శించారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఎం.ఎస్.ఎం.ఈ (మీవీజు) స్కీమ్ ద్వారా ఏర్పాటు కాబడిన ఈ క్లస్టర్ పనితీరును ఆయన పరిశీలించారు. శిక్షణతో యువతకు ఉపాధి ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి వాసు మాట్లాడుతూ, ఇప్పటి వరకు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో మంది యువతకు ఆభరణాల తయారీలో శిక్షణ ఇచ్చామని చైర్మన్ వారికి వివరించారు. హాల్ మార్క్ సర్టిఫికేషన్, నూతన డిజైన్ల తయారీలో క్లస్టర్ నిర్వహిస్తున్న పాత్రను ఆయన కొనియాడారు. త్వరలో 'స్వర్ణకార కార్పొరేషన్' ఏర్పాటు అనంతరం చైర్మన్ వారు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు: ప్రభుత్వ ప్రోత్సాహం: విశ్వబ్రాహ్మణ పంచ వృత్తులలో ప్రధానమైన స్వర్ణకారులకు మీవీజు స్కీమ్ ద్వారా లోన్లు మంజూరు చేస్తూ, గోల్డ్ క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. నారా లోకేష్ చొరవ: స్వర్ణకారుల కోసం ప్రత్యేకంగా 'స్వర్ణకార కార్పొరేషన్' ఏర్పాటుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సుముఖంగా ఉన్నారని, ఇప్పటికే దానికి సంబంధించిన కార్యాచరణ మొదలైందని తెలిపారు. సంక్షేమమే ధ్యేయం: అర్హులైన ప్రతి విశ్వబ్రాహ్మణుడికి కార్పొరేషన్ ద్వారా రుణాలు అందేలా తన శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ, ఎం.డి బ్రహ్మశ్రీ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ, విజయవాడ నగర విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు కుర్మాచార్యులు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యదర్శి నాగబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్ సంఘం అధ్యక్షులు రంగబాబు, పెంటపాటి కిరణ్ తో పాటు పలువురు విశ్వబ్రాహ్మణ నాయకులు మరియు స్వర్ణకారులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 18లోగా వైఎస్ఆర్సీపీ గ్రామ కమిటీల నిర్మాణం పూర్తి కావాలి









## డోన్ నియోజకవర్గ సమీక్షలో నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి వెల్లడి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా, క్షేత్రస్థాయిలో పటిష్టమైన సంస్థాగత నిర్మాణాన్ని చేపట్టాలని నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం డోన్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిటీలే పార్టీకి వెన్నెముక ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కమిటీల ప్రాధాన్యతను వివరించారు: కమిటీల నిర్మాణం: ప్రతి పంచాయతీని ఒక యూనిట్గా తీసుకుని గ్రామ కమిటీలను నియమించాలి. ప్రధాన కమిటీలో 9 మంది సభ్యులతో పాటు, 7 అనుబంధ విభాగాల్లో ఒక్కో విభాగం నుండి 5 నుండి 10 మందిని సభ్యులుగా చేర్చుకోవాలి. తద్వారా ప్రతి పంచాయతీలో 70 నుండి 100 మంది క్రియాశీలక కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుంది. డెడ్ లైన్: ఫిబ్రవరి 18వ తేదీ లోపు గ్రామ కమిటీల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలి. పర్యవేక్షణ కోసం ప్రతి రెండు పంచాయతీలకు ఒక కో-ఆర్డినేటర్ను నియమించనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియా పాత్ర: ప్రస్తుత రాజకీయాల్లో సోషల్ మీడియా కన్వీనర్ల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వ వైఫల్యాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యకర్తలకు భరోసా: గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్ పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు, వారికి బీమా సదుపాయం కల్పిస్తామని ప్రకటించారు. రానున్న రోజుల్లో వైఎస్ఆర్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వ కార్యక్రమాలను ఈ కమిటీల ద్వారానే అమలు చేస్తామని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వారితో పాటు నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల కన్వీనర్లు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి కోడూరు ను సందర్శించిన డి.ఎల్.డి.ఓ అన్వరా బేగం

**-సర్వేలపై సమీక్ష**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 28 :**






ఆత్మకూరు డిఎల్ డివో అన్వరా బేగం బుధవారం సాయంత్రం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. దాదాపు గంటసేపు డీఎల్డీవో సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అటెండెన్స్,మూమెంట్ క్యాజువల్ లను పరిశీలించారు. వ్యక్తిగత కుటుంబ సర్వేలో సచివాలయ సిబ్బంది అందరూ భాగస్వామ్యం కావాలని ఇందులో ఎవరికి మినహాయింపు లేదని తేల్చి చెప్పారు.ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్న సర్వేలన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయంలో సిబ్బంది ఏమి పనులు చేస్తున్నారన్న విషయంపై ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ డిజిటల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ప్రసాద్ గ్రేడ్ 2 సెక్రటరీగా వెలుగోడు పంచాయతీకి బదలీ అయ్యారు. ఇన్చార్జి డిజిటల్ అసిస్టెంట్ గా మహిళ కానిస్టేబుల్ లక్ష్మి తులసి విధులను నిర్వహిస్తున్నారు. ఈ సర్వీసెస్ కు సంబంధించి న సేవల ద్వారా ఎన్ని రిజిస్టర్ చేశారు, ఎంతమంది ప్రజలు చలానాలు డబ్బు రూపం లో చెల్లించారు. వాటికి సంబంధించి న డబ్బును బ్యాంకులో చెల్లించారా లేదా అన్న విషయాలపై డిఎల్డిఓ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వేలను త్వరితగతిన పూర్తిచేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం పంచాయతీ కార్యదర్శి రాంగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. మరోవైపు స్వర్ణ గ్రామం మరియు స్వర్ణ వార్డుకు సంబంధించిన జిల్లా డిజిఓ శివారెడ్డి వివిధ రకాల సర్వేలపై టెలి కాన్ఫరెన్స్ను నిర్వహించారు. వ్యక్తిగత కుటుంబ సర్వే,పెండింగ్ ఈకేవైసీ, వాట్సాప్ గవర్నెన్స్, స్వర్ణ గ్రామ ప్రొఫైల్, మానిడేటరీ బయోమెట్రిక్, అక్షరాంధ్ర, కౌసల్య ఎగ్జామ్స్, ఎంప్లాయిస్ అటెండెన్స్ తదితర వాటిని గురించి టెలి కాన్ఫరెన్స్ లో చర్చించారు. పెండింగ్ లో ఉన్న సర్వేలను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మరోవైపు మండల జి ఎస్ డబ్ల్యు డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి బుధవారం సాయంత్రం పార్లపల్లె కాకనూరు గ్రామాలను సందర్శించారు. వ్యక్తిగత కుటుంబ సర్వే పై జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. సర్వేలకు సంబంధించి జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా సైతం ప్రతిరోజు మానిటరింగ్ చేస్తూ ఉన్నారు. అయితే సర్వేలకు సంబంధించి సర్వర్ మొరాయిస్తూ ఉండటంతో సర్వేల ప్రగతి ఆలస్యం అవుతూ ఉంది. గత ఏడాది డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఏకీకృత కుటుంబ సర్వే వచ్చేనెల ఫిబ్రవరి 10వ తేదీ లోగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులు లక్ష్యంగా నిర్ణయించడంతో సచివాలయ సిబ్బంది సర్వేలలో మునిగి చేరుతున్నారు. ఎంపీడీవో గాయత్రి సంత జుటూరు, పెద్దదేవలాపురం గ్రామాలను సందర్శించి సర్వేల పనితీరుపై సచివాల సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# చలో విజయవాడ- నిరుద్యోగ రణభేరి హామీల మాయ పోరాటమే మార్గం

**బేతంచెర్ల పల్లె వెలుగు (జనవరి 28 ):-**

లక్షల ఉద్యోగలు ఖాళీ 17 నెలల ప్రభుత్వ నిర్లక్ష్యం ఆగ్రహం. బేతంచర్ల పట్టణంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల జనవరి 30న నిర్వహించనున్న "ఛలో విజయవాడ నిరుద్యోగి రణభేరి" కార్యక్రమాని విజయవంతం చేయాలని బుధవారం స్థానిక బేతంచెర్ల పట్టణ సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల నాయకులు ఎల్లకృష్ణ,మధు, భాస్కర్ లు మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల సమస్యలు తీవ్రమవుతున్నాయని, వాటి పరిష్కారం కోరుతూ జనవరి 30న విజయవాడ ధర్నా చౌక్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో దాదాపు 3 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు గడిచినా ఇప్పటివరకు వాటి భర్తీపై ఎలాంటి చర్యలు




తీసుకోలేదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయని అన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందని, ఉద్యోగాల బదులు పకోడీలు అమ్ముకోవాలని చెప్పడం అత్యంత దుర్మార్గమైన వ్యాఖ్యగా అభివర్ణించారు. ఎన్నికల ముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానంగా మారిందన్నారు.అలాగే నెలకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి, వాలంటీర్లకు 10 వేల రూపాయల గౌరవ వేతనం ఇస్తామని చెప్పి, ఇప్పుడు వాలంటీర్లను విధుల్లోకి కూడా తీసుకోకపోవడం ఘోరమైన మోసమని ఆరోపించారు.జూనియర్, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ అన్ని సమస్యల పరిష్కారం కోరుతూ నిరుద్యోగి రణభేరి ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చామని, రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నాలో పాల్గొని తమ గళాన్ని ప్రభుత్వానికి వినిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యన్నా ఉదయ్ కుమార్ ,ఏఐవైఎఫ్ నాయకులు రామ్, దేవరాజు,గోపి,బాలు, ప్రదీప్, ఖదీర్, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా యూత్ ఆధ్వర్యంలో 5వేల ఆర్థిక సహాయం

?



**కేసముద్రం, జనవరి 28(పల్లె వెలుగు):**

కల్వల గ్రామంలోని యంగ్ ఇండియా యూత్ ఆధ్వర్యంలో బుధవారం కల్వల గ్రామంలోని మగ్రి వాడకు చెందిన గుండెల ఉపేందర్ తండ్రి గుండెల రాములు ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డొనికెని యుగంధర్, సెకండ్ వార్డ్ సభ్యులు లింగాల పిచ్చయ్య, యూత్ సభ్యులు శ్రీకాంత్, సుమన్, సామల శ్రీనివాస్, లోకేష్, నీలం శ్రీకాంత్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితమ్మ చొరవతో కేసి కి నీరు విడుదల

*ఫిబ్రవరి 13 వరకు నీరు కేసి నీటి సంఘం 13 ఛైర్మెన్ పంట రామచంద్రారెడ్డి, డబ్ల్యూ 15 ఛైర్మన్ ఈశ్వర్ రెడ్డి*

**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల**

మండల అభివృద్ధి గౌరు చరితమ్మ ద్వారానే సాధ్యం: పంట దిలీప్ కుమార్ రెడ్డి. వచ్చే నెల13 వరకు కేసీ కెనాల్ కు నీరు విడుదల చేయబడుతుందని డబ్ల్యు 13, 15 చైర్మన్లు అయినా పంట రామచంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత నాలుగు రోజుల కిందట ఎమ్మెల్యే గౌరు చరితమ్మను కలిసి రైతు సమస్యలు తెలపడం జరిగింది. తెలిపిన వెంటనే మా ముందరే ఆమె ఇన్చార్జి మినిస్టర్ తో మరియు నీటిపారుదల శాఖ మంత్రి తో మాట్లాడి మా రైతులకు కచ్చితంగా ఒక 20 రోజులు నీళ్లు కావాలని తెలపడం జరిగింది. ఎమ్మెల్యే గారి అభ్యర్థన మేరకు, నందికొట్కూరు ఎమ్మెల్యే జయ సూర్య గారి సహకారంతో గడివేముల మండల రైతులకు నీటి విడుదలకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నీరు ఈనెల 13వ తేదీ వరకు వస్తాయని, నీటిని



పొదుపుగా వాడుకుంటూ కింది రైతులకు సహకరించాలని ఆయన తెలిపారు. దీనితో మండల ప్రజలు ఎమ్మెల్యే గౌరు చరితమ్మకు కృతజ్ఞతలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల లో చెప్పిన మాట ప్రకారం ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలు కాకముందే ప్రభుత్వంతో మాట్లాడి ఔటర్ రింగ్ రోడ్డును శాంక్షన్ చేసిన ఎమ్మెల్యే గౌరు చరితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అలగనూరు రిజర్వాయర్ ను కూడా త్వరలో పనులు ప్రారంభించి, రైతుల సమస్యను తీర్చి, రైతులకు న్యాయం చేస్తామని



ఎమ్మెల్యే గౌరు చరితమ్మ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే గౌరు చరితమ్మ మరియు కూటమి ప్రభుత్వం సహకారంతో మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందుకు నిదర్శనం గత ఐఏబీ మీటింగ్లో నీరు రావు అని చెప్పిన కూడా పట్టుపట్టి కేసీ కెనాల్ కు నీరు తెప్పించారు, గడివేముల మండల సమస్యను గుర్తించి ఔటర్ రింగ్ రోడ్డు సాంక్షన్ చేయించారు, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సిసి రోడ్లు శాంక్షన్ చేయించారు. అతివేగంగా ప్రజా సమస్యలు పరిష్కరించే ఘనత మన ఎమ్మెల్యే గౌరు చరితమ్మ గారికే దక్కుతుందన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన డి.ఎస్.పి తిరుపతిరావు



**కేసముద్రం, జనవరి 28 పల్లె వెలుగు:**

మున్సిపల్ ఎన్నికలకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా అధికారులు బుధవారం నుండి నామినేషన్ స్వీకరించుటకు ఏర్పాట్లు చేశారు. నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీలోని 16 వార్డులకు మొదటిరోజు ఒక్క నామినేషన్ కూడా రాలేదు. నామినేషన్ కేంద్రాలను ఉదయం డిఎస్పి తిరుపతిరావు, ఎస్సై క్రాంతి కిరణ్ తో కలిసి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మున్సిపల్ కమిషనర్ టి శ్రీనివాసరావుతో చర్చించారు. నామినేషన్లకు మూడు రోజులు మాత్రమే గడువు ఉండటంతో మొదటి రోజు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు సమర్పించాల్సిన సర్టిఫికెట్ల ఏర్పాట్లలో బిజీగా ఉన్నారు. నామినేషన్ల స్వీకరణకు మొత్తం ఎనిమిది కౌంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు.

# గంజాయి అమ్మితే కఠిన చర్యలు తప్పవు

-కల్వకుర్తి సీఐ నాగార్జున
-గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్ రిమాండ్
-అభినందించిన నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ

**కల్వకుర్తి జనవరి 28,(పల్లె వెలుగు) ;**

గంజాయి అమ్మిన వాడిన కఠిన చర్యలు తప్పవని కల్వకుర్తి సీఐ నాగార్జున విలేకరుల సమావేశంలో తెలియజేశారు.నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండల పరిధిలోని ఊర్కొండపేట శివారులో సూర్యలత స్పిన్నింగ్ మిల్ సమీపంలో ఊర్కొండ ఎస్సై కృష్ణ దేవ ఆధ్వర్యంలో పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.జనవరి 27 మంగళవారం రోజు సాయంత్రం 4 గంటల సమయంలో ఊర్కొండపేట గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన గల సూర్యలత స్పిన్నింగ్ మిల్ సమీపంలోని పొదల్లో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు ఎస్సై కృష్ణదేవ కు సమాచారం అందగా కల్వకుర్తి సి.ఐ నాగార్జున పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది తనిఖీలు చేపట్టగా,పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన ఒడిస్సా కి చెందిన లిట్టు మాలిక్, (35)ఒడిస్సా. (గత 12 ఏళ్లుగా మిల్లులో ఆపరేటర్గా పనిచేస్తున్నాడు).అభిమన్యు మాలిక్ (32) అనే వ్యక్తులను విచారించగా నిందితులు ఇద్దరూ సూర్యలత స్పిన్నింగ్ మిల్లులో ఆపరేటర్లుగా పనిచేస్తున్నామని,ఒడిస్సాలో తక్కువ ధరకు గంజాయి లభిస్తుండటంతోఇక్కడ ఎక్కువ లాభాలకు



విక్రయించాలని పథకం వేశారు. ఈ క్రమంలో ఈనెల 23న ఒడిస్సాలోని తెడీ బజార్లో 'చాచా' అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి,బస్సులో హైదరాబాద్ మీదుగా మిల్లుకు చేరుకున్నారు.స్వాధీనం చేసుకున్న 2.390 కిలోల గంజాయి (మొగ్గలు, పువ్వులతో కూడినది) విలువ సుమారు రూ. 58,850/- ఉంటుందని అధికారులు తెలిపారు. వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.నేరస్తులను పట్టుకోవడంలో చాకచక్యంగా వివరించిన ఊర్కొండ ఎస్ఐ పి. కృష్ణదేవ, కానిస్టేబులు హర్ష,తిరుపతయ్య,వెంకన్న లను నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ అభినందించారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి బీఎస్పీ లో చేరిక

**నాగర్ కర్నూల్ జనవరి 28 (పల్లె వెలుగు దినపత్రిక) :**

నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన వంకేశ్వరం మోహన్ అలియాస్ మొగులయ్య బీఆర్ఎస్ పార్టీ నుంచి బహుజన సమాజ్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోనాసి రామచందర్ అడ్వకేట్ సమక్షంలో బీఎస్పీ పార్టీలోకి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వంకేశ్వరం మోహన్ కర్నూల్ పట్టణంలో బీఎస్పీ 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిరుస్తున్నారని , 13వ వార్డు ఓటర్లు ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించి, తమ కాలనీని, అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు దిశా నిర్దేశం

**కేసముద్రం, జనవరి 28 పల్లె వెలుగు:**

కేసముద్రం మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులతో మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కేసముద్రం మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్, బిఆర్ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వై.సతీష్ రెడ్డి, మాజీ ఎంపీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నామినేషన్ దాఖలు చేయు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అభ్యర్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మగ్రి రంగారావు, రావుల రవిచందర్ రెడ్డి, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు హరి నాయక్, కొమ్మాలు, పట్టణ అధ్యక్షులు వీరు నాయక్, సట్ల వెంకన్న, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఆగే వెంకన్న, మహేందర్, కేసముద్రం మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# 43వ సీనియర్ నేషనల్ రోయింగ్ ఛాంపియన్‌షిప్‌కు నల్లగొండ హేమంత్ ఎంపిక

**కేసముద్రం, జనవరి 28**

ఈ నెల 28 నుండి 31 వరకు పూణేలో నిర్వహించనున్న 43వ సీనియర్ నేషనల్ రోయింగ్ ఛాంపియన్‌షిప్ కు కేసముద్రం మండలానికి చెందిన నల్లగొండ హేమంత్ ఎంపికయ్యాడని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. హేమంత్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని లయోలా కాలేజ్‌లో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. గతంలో కూడా తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించి విశేష ప్రతిభ కనబరిచాడని తెలిపారు. హేమంత్ ఎంపిక పట్ల లయోలా కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి, తెలంగాణ పిఈటి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎస్ సోమేశ్వర్ రావు, బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, ఇతర సీనియర్ క్రీడాకారులు, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ తోట మోహన్ రావు అభినందనలు తెలిపారు.



పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
గురువారం 29-01-2026

# నిరుపయోగంగా వాటర్ ట్యాంకులు



**జనవరి 28,పల్లె వెలుగు**

మండలంలోని కడియపు లంక, బుర్రిలంక, వెంకయ్యపేట గ్రామాల్లో నిర్మించిన వాటర్ ట్యాంకులు గత 18 ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. మండలంలో ఇంటింటికీ గోదావరి జలాలను అందించాలన్నా సంకల్పంతో గత 2008లో నాటి మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు గోదావరి జలాల పథకంలో కడియం, వేమగిరితోపాటు, కడియపులంక, బుర్రిలంక, వెంకయ్యపేట గ్రామాలకు గోదావరి జలాలను తాగునీటికి అందించేందుకు లక్షలాది రూపాయల నిధులను రాబట్టారు. ఆ నిధులతో వాటర్ ట్యాంకులను నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కొన్ని గ్రామాలకు గోదావరి జలాలను సరఫరా చేసేందుకు అవసరమైన పైపులైన్‌ను నిర్మించారు. అనంతరం జరగాల్సిన పనుల్లో జాప్యం రావడం, ప్రభుత్వాలు మారడంతో కడియపులంక, బుర్రిలంక, వెంకయ్యపేటలో పైపులైన్, బోర్డు వేసే ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో వాటర్ ట్యాంకు నిర్మాణాలు పూర్తియి 18 ఏళ్లు కావస్తున్నా నేటికీ అవి ప్రారంభానికి నోచుకోలేదు. సుమారు 5.40 లక్షల లీటర్ల కెపాసిటీతో ఈ వాటర్ ట్యాంకుల నిర్మాణాలు పూర్తియ్యాయి. అయితే వాటర్ ట్యాంకుల నుంచి నీటిని సరఫరా చేసేందుకు అవసరమైన పైపులైన్, బోరు వంటి వాటిని పక్కన పెట్టేయడంతో నాటి నుంచి నేటి వరకూ నిరుపుయోగంగా మారాయి. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయమంటూ ప్రకటనలు ఇచ్చే పాలకులకు లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన వాటర్ ట్యాంకులను వినియోగంలోకి తెచ్చేందుకు మాత్రం చొరవ చూపకపోవడం నేడు చర్చానీయాంశంగా మారింది. వాటర్ ట్యాంకులు నిర్మాణం పూర్తియిన తరువాత ఈ నియోజకవర్గం నుంచి ఎంఎల్ఏలుగా చందన రమేష్, గోరంట్ల బుచ్చయ్యచౌదరిలు ప్రాతినిధ్యం వహించారు. అయినా నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకులను వీరు ఏమాత్రం పట్టించుకోలేదనే విమర్శలు స్థానికుల నుంచి విన్పిస్తున్నాయి. పైపులైన్ విషయంలో భిన్నవాదనలుగోదావరి జలాలు సరఫరా చేసేందుకు అవసరమైన పైపు లైన్ విసయంలో భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. ఈ వాటర్ ట్యాంకులకు నీటిని సరఫరా చేసేందుకు పైపులైన్ అందుబాటులో ఉందని, కొందరు, లేవని కొందరు, గతంలో పైపు లైన్ ఉండేదని, జాతీయ రహదారి విస్తరణలో ఆ పైపులైన్ పాడైపోయిందని స్థానికులు చెబుతున్నారు. అయితే దీనిపై ఇటు అధికారులకు, అటు పాలకులకు స్పష్టత లేకపోవడం విశేషం. 30 వేలకుపైనే జనాభాఈ వాటర్ ట్యాంకులను అప్పటి జనాభా ప్రాతిపదికపై నిర్మాణాలు చేపట్టారు. అప్పట్లో ఈ మూడు గ్రామాల పరిధిలో సుమారు 15 వేల మంది ఉన్నట్లు అంచనా. ఆ అంచనాకు అనుగుణంగానే నాటి అధికారులు 5,40 లక్షల లీటర్ల కెపాసిటీతో ఈ ట్యాంకుల నిర్మాణాన్ని చేపట్టారు. అయితే నాటి నుంచి అవి నిరుపయోగంగా ఉండిపోయాయి. ప్రస్తుతం ఈ మూడు గ్రామాల పరిధిలో సుమారు 30 వేల మందికిపైగానే జనాభా ఉన్నారని ఒక అంచనా. ప్రస్తుతం ఈ ట్యాంకులకు అవసరమైన పైపులైన్‌ను జల్‌జీవన్ నిధులతో వేసేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న జనాభాకు అవసరమైన నీటిని సరఫరా చేయాలంటే ఈ ట్యాంకులకు రోజుకు రెండు నుంచి మూడు దఫాలు సరఫరా చేస్తేనే కాని ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే అవకాశం లేదు. జల్‌జీవన్ నిధులతో పైపులైన్ పూర్తి చేసి ఈ ట్యాంకులను వినియోగంలోకి తెచ్చినా రోజుకు రెండు నుంచి మూడు దఫాలు నీటిని సరఫరా చేసే పరిస్థితి ఉంటుందా? లేదా? అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి.

# ఖైదీల సంక్షేమానికి సంస్కరణలు


**(విశాఖపట్నం) జనవరి 28 (పల్లె వెలుగు):**



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. ఖైదీల సంక్షేమానికి ఉత్తమ సంస్కరణలు తీసుకొచ్చి వాటిని క్షేత్ర స్థాయిలో అమలు చేసేందుకు జైళ్ల శాఖ ఉన్నత స్థాయి అధికారులు మంచి ఆలోచనలతో ముందుకు రావాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచించారు. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో బుధవారం విశాఖ రుషికొండ సాయిప్రియ రిసార్ట్స్‌లో రెండు రోజుల పాటు నిర్వహించే 9వ జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల జైళ్ల శాఖ అధిపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజరుకుమార్ మాట్లాడుతూ జైళ్ల ఆధునీకరణ, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.950 కోట్లు కేటాయించిందన్నారు. ఖైదీల సురక్ష, సంక్షేమం కోసం రూ.160 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఖైదీల్లో మార్పులు తీసుకొచ్చి, వారు బయటకొచ్చేటప్పుడు మంచి పౌరులుగా మెలిగేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పేద, మహిళా ఖైదీల సౌకర్యాల విషయంలో మంచి ఆలోచనలతో ముందుకు రావాలని సూచించారు. ఖైదీలను కలిసేందుకు వచ్చే విజటర్స్ కోసం సౌకర్యాలు కల్పించే ఆలోచనలు చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం ఆయన వివిధ రాష్ట్రాల కేంద్రకారాగారాల్లో ఖైదీలు తయారుచేసిన వస్తు ప్రదర్శనను తిలకించారు.

# నిజాన్ని నిర్భయంగా రాస్తే చంపుతా-జడ్చర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ జ్యోతి ఆల్వాల్ రెడ్డి

**ప్రభుత్వం మాది అక్రమ కేసులు నాయిస్తా.ఎవడికైనా చెప్పుకో ప్రశ్నించే గొంతుకని పట్టపగలే చంపుతున్న అల్వాల్ రెడ్డి పత్రిక రంగంలో కాదు.ఈ భూమ్మీదనే లేకుండా చేస్తా అంత నాదే సాగాలి. మండలాని గుప్పెట్లో ఉంచుకుంట.అల్వల్ రెడ్డి నాకు ప్రాణ హాని ఉంది.పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పత్రిక విలేకర్ రాయల నరసింహా**







**జడ్చర్ల జనవరి 28,పల్లె వెలుగు**

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం విషయంలోకి వెళ్తే నేను రాయల నరసింహ తండ్రి నారాయణ,గ్రామం మిడ్జిల్,మండల మిడ్జిల్,జిల్లా మహబూబ్నగర్, వృత్తిరీత్య వ్యవసాయం,విషయం: మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి నుంచి నాకు ప్రాణా హని ఉంది.నాకు రక్షణ కల్పించుట గురించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.నాకు ఏమైనా నా కుటుంబ సభ్యులకు ఏమైనా పూర్తి బాధ్యత మండల అధ్యక్షుడి అల్వాల్ రెడ్డి.మిడ్జిల్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ముందర ఒక ఎకరా 22 గుంటల భూమి కబ్జాకు గురైందని చిట్యాల శేఖర్ రెడ్డి అనే వ్యక్తి పూర్తి ఆధారాలతో నాకు పత్రాలను సమర్పించిన తర్వాతనే నేను న్యూస్ రాయడం జరిగింది.నేను పూర్తి ఆధారాలతో ప్రజా ప్రతిభ పత్రికలలో రాయడం జరిగింది.నా మీద అసత్య ప్రచారాలు చేసి నా గౌరవాన్ని బగ్గం కల్పించడమే కాకుండా నా పరువును తీస్తున్న అల్వాల్ రెడ్డి పైన అతని అనుచరుల పైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది.గతంలో ఇతను చేసిన అవినీతి అక్రమాలను ఒక్కొక్కటి బయట పెట్టడంతో నన్ను నా కుటుంబ సభ్యులను చంపడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.మిడ్జిల్ మండల కేంద్రంలో అక్రమ ఇసుక రవాణా చేసిన వాటి గురించి పూర్తి ఆధారాలతో గతంలో రాయడం జరిగింది.ఇట్టి విషయంపై అలాగే ఇప్పుడు కబ్జాలు పట్టాదారులుకు తెలియకుండానే ఇష్టానుసారంగా చేస్తున్నారని బాధితుడు వచ్చి పూర్తి ఆధారాలు ఇవ్వడం జరిగింది. బాధితుడి ఆధారాల మేరకే మాత్రమే వార్తను రాయడం జరిగింది. అల్వాల్ రెడ్డి బాగోతాలు గతంలో ఎన్నో సార్లు ప్రజా ప్రతిభ పత్రికలో రాయడం జరిగింది.మిడ్జిల్ మండల కేంద్రంలోని మిడ్జిల్ గ్రామంలో పల్లె వెంచర్ లో మరో కహాని.2019-2020 లో భూమి రిజిస్టర్ చేసుకున్న వెంచర్ యజమానులు.2018 లో వెంచర్ లె ఔట్ పైన సంతకం చేసిన మాజీ సర్పంచ్ ప్రస్తుత జడ్చర్ల మార్కెట్ చైర్మన్.ఇదెలా సాధ్యం అని గ్రామస్తుల ఆశ్చర్యం.మిడ్జిల్ పల్లె వెంచర్ లో రోజుకొక విషయం బయటకు రావడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.వెంచర్ చేసిన కొనుగోలు దారులు పట్టాదారు అయిన పల్లె కృష్ణయ్య నుండి 2:00 ఎకరాల భూమిని 5 మంది వ్యక్తులు గంజి శేఖర్,బరిగెల వెంకటయ్య,జంగారెడ్డి,విజయభాస్కర్ రెడ్డి,శ్రీనివాసులు 30319 /2019 ద్వారా కొనుగోలు చేసి ఎం యూ టి 01/20/00173/2020 ద్వారా తహసీల్దార్ కార్యాలయం మ్యుటేషన్ చేసుకోవడం జరిగింది. తర్వాత డాక్యుమెంట్ నెంబర్ 5987/2020, 5988/2020 ద్వారా పల్లె(బండారు) శ్రీనివాసులు ఎం యూ టి/01/20/00262/2020 మరియు పల్లె తిరుపతి ఎం యూ టి/01/20/00260/2020 ద్వారా 1-32 గుంటల భూమిని ఇద్దరు ముటేషన్ చేసుకోవడం జరిగింది.అందరిది కలిపి మొత్తం 3 -32 గుంటల భూమిని పల్లె వెంచర్ అనె పేరుతొ లె ఔట్ చేయడం జరిగింది.కాని అప్పటికే సర్పంచ్ ఎన్నికలు అయిపోయి.దాదాపు ఏడాది అయిపోయిన తర్వాత గతంలో పనిచేసిన జ్యోతి ఆల్వాల్ రెడ్డి ప్రస్తుత జడ్చర్ల మార్కెట్ చైర్మన్ తన పదవి లేకున్నా కూడా అక్రమంగా 2018 లో వెంచర్ కు అనుమతి పత్రం జరిచేయడం పై పాలు విమర్శలకు దారితిస్తుంది.2019-2020 లో చేసిన వెంచర్ కు 2018 లో ఎలా పర్మిషన్ ఇస్తారని ప్రజలు గ్రామ యువకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి వారిన ఎన్నుకున్నది అని వాపోతున్నారు.ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారి పైన జిల్లా అధికారులు తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విధంగా జడ్చర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి భాగోతాల గురించి క్లుప్తంగా పత్రికలో రాస్తున్న నన్ను కక్షగట్టి నన్ను చంపడానికి ప్రయత్నం చేస్తున్నాడు.నాకు నా కుటుంబ సభ్యులకు ప్రస్తుతం జడ్చర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి నుంచి ప్రాణ హాని ఉందనీ.నన్ను రక్షించాలని మిడ్జిల్ పోలీస్ స్టేషన్లో ప్రజా ప్రతిభ విలేకర్ రాయల నరసింహా ఫిర్యాదు చేయడం జరిగింది.

# సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై చర్చ

**మంత్రులు సవిత, డోల బాలవీరాంజనేయుల స్వామి, ఫరూక్ భేటీ**

**నాణ్యమైన భోజనం, ఆరోగ్య భద్రతతో కూడిన విద్యే లక్ష్యం**

**ప్రత్యేక బృందాలతో హాస్టళ్ల నిరంతర పర్యవేక్షణ : మంత్రి సవిత**

**అమరావతి జనవరి 28 (పల్లె వెలుగు):**

రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మెనూ అమలు, హాస్టళ్లలో పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్య భద్రతతో పాటు సాంకేతిక విద్య పకడ్బందీగా అందించేలా చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయుల స్వామి, ఎన్ఎండీ ఫరూక్ అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం భేటీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారంతో పాటు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయుల స్వామి, ఎన్ఎండీ ఫరూక్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు, కాస్మొటిక్ ఛార్జీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల కడుపు నింపేలా సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. హాస్టళ్లలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ విద్యార్థులకు, వార్డెన్లకు, ఇతర సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ పెట్టామన్నారు. హాస్టళ్లలో రుచికరమై భోజనం తయారీకి కుక్, కమాటీ పోస్టులు భర్తీ చేశామన్నారు. త్వరలో బీసీ హాస్టళ్లలో పారిశుద్ధ్యం అమలు కోసం సిబ్బందిని నియమించనున్నామన్నారు. సాంకేతి విద్య కోసం గురుకులాల్లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హాస్టళ్ల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధులు కూడా అందజేస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాల బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల తనిఖీకి ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ బృందాలు తరుచూ హాస్టళ్లను సందర్శించి, పనితీరు మెరుగుకు కృషి చేస్తాయని మంత్రి సవిత వెల్లడించారు. ఈ సమావేశంలో ఆయా సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.



# పోక్సో కేసులో నిందితులను తప్పించాలని చూస్తున్న పోలీసులు

మొదటి పేజీ తరువాయి

జరిగింది. విషయం తెలుసుకున్న అమ్మాయి తల్లిదండ్రులు ఫోక్సో కేసు నమోదు చేయాలని అడగగా రాజీ ప్రయత్నాలు చేశారు, చివరగా 21 -01-2026న ఫోక్సో కేసుగా మార్చడం జరిగినది, ఈ కేసులో బోయ హరికృష్ణ ను మరియు అతని స్నేహితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు బోయ హరి కృష్ణ ను మాత్రమే రిమాండ్ కి పంపడం జరిగినది,కేసు రిజిస్టర్ అయి దాదాపు 6 రోజులు అయినా మిలిగిన నలుగురి ని పోలీస్ స్టేషన్ లో విచారణ పేరుతో పంచాయతీ లు చేస్తూ, ఫోక్సో కేసును నిర్వీర్యం చేస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, నిందితులను కాపాడుతున్న కోడుమూరు సిఐ గూడూరు ఎస్ఐ లను వెంటనే సస్పెండ్ చేయాలని, నిందితులను వెంటనే రిమాండ్ కి పంపాలని డిమాండ్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మదాసి కురువ, మదారి కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న,మహిళ అభ్యుదయ సమైక్య రోజా రమణి, అడ్వకేట్ వంశీకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు సిరిగిరి ప్రసాదు, ఈదన్న, దాసు భరత్ కుమార్, జయప్రకాశ్ రాము,నగేష్, మధు,గిరిఅయ్యప్ప,బజారి,మల్లయ్య, మల్లెం దొడ్డప్ప తదితరులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# నంద్యాలలో సిఐటియు రాష్ట్ర మహాసభ

**జనవరి 28 (పల్లె వెలుగు):**

ఏప్రిల్ 17 నుంచి 19 వరకు నిర్వహణ 12న సమ్మెను జయప్రదం చేయండి : సిహెచ్ నర్సింగరావు.ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్ : నంద్యాలలో ఏప్రిల్ 17, 18, 19 తేదీల్లో సిఐటియు రాష్ట్ర 17వ మహాసభ జరగనుంది. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు తెలిపారు. బుధవారం నంద్యాలకు వచ్చిన ఆయన సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. సిఐటియు మహాసభకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దాదాపు 500 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. కార్మిక వర్గంపై ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుతం దాడి జరుగుతోందన్నారు. కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరించివేస్తున్నాయని చెప్పారు.

# మహానంది దేవస్థానానికి వేలాల ఆదాయం రూ. 3.23 కోట్లు





**మహానంది, పల్లె వెలుగు**

మహానంది దేవస్థానానికి బహిరంగ వేలాల ద్వారా రూ.3,23,65,406 లు ఆదాయం వచ్చినట్లు ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.బుధవారం మహానందిలోని పోచా బ్రహ్మానందరెడ్డి విశ్రాంతి భవనంలో 11 అంశాలకు సీల్ టెండర్లు, బహిరంగ వేలాలు నిర్వహించారు.ఈవో మాట్లాడుతూ.. గత ఏడాదికంటే ఈయేడాది రూ.40,57,305 లు అదనంగా ఆదాయం వచ్చిందన్నారు. ఈ క్రమంలోనే టోల్ గేట్ల నిర్వహణకు మసీదుపురం గ్రామానికి చెందిన ఎద్దుల నరసింహులు రూ. 1,91,00,007 లతో దక్కించుకున్నారని తెలిపారు. పచ్చికొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునే హక్కును టీవీ.మహేశ్వరయ్య రూ. 19,20,999 లతో దక్కించుకున్నారన్నారు. సెల్ పాయింట్,క్లాక్ రూమ్లను గోస్పాడుకు చెందిన సీ మహేష్ బాబు రూ. 29,00,500లు, భక్తుల పాదరక్షలు భద్రపరచుకోవడానికి రూ.11.50 లక్షలతో దక్కించుకున్నారని తెలిపారు. సంప్రదాయ దుస్తులను విక్రయించుకోవడానికి మహానందికి చెందిన బీ. హరినాథ్ బాబు రూ. 12,06 లక్షలతో దక్కించుకున్నారని తెలిపారు.నవగ్రహాల వద్ద దీపారాధన సామాగ్రి విక్రయించుకోవడానికి టీ. రాజలింగేశ్వరయ్య రూ.43.50 లక్షలతో హక్కును పొందారన్నారు. భక్తుల తలనీలాలు ప్రోగు చేసుకోవడానికి చీమకుర్తికి చెందిన యాదగిరి రూ. 8.10 లక్షలతో దక్కించుకున్నారని చెప్పారు. భక్తుల వాహన పూజలకు టీ. శివచక్రపాణి రూ.4,09,900లతో హక్కును పొందారన్నారు. అదే విధంగా ఫిబ్రవరిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఎగ్జిబిషన్ ఏర్పాటుకుగాను బుక్కాపురం గ్రామానికి చెందిన టి. కృష్ణ రూ. 5.18 లక్షలతో దక్కించుకున్నారని అన్నారు. అభిషేక పూజ సామాగ్రి, కొబ్బరికాయలువిక్రయించుకునేందుకు టెండర్ దారులు ఎవరు రాకపోవడం, వాయిదా వేయడంతో పలు విమర్శలు తావిస్తోంది. షాపింగ్ కాంప్లెక్స్ నందు16 షాప్ ల కొరకు 23 మంది డిపాజిట్ చెల్లించగా, అధికారులు ముందుగా బహిరంగ వేలాలు జరపవలసి ఉండగా, బహిరంగ వేలాల కంటే ముందుగా సీల్డ్ టెండర్స్ ను అధికారులు ఓపెన్ చేయడంతో దుకాణదారులు అవాక్కయ్యారు. అలా ఎలా సీల్డ్ టెండర్లు ఓపెన్ చేస్తారని దుకాణదారులు అధికారులను నిలదీయడంతో షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాల వేలాలు అధికారులు వాయిదా వేశారు.ఈ వేలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్.ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి జనార్ధన శెట్టి, ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి, ఏఈవో మధు,పర్యవేక్షకులు శశిధరరెడ్డి, నీలకంఠరాజు, నాగమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం, మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**-ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇచ్చేది కూటమి ప్రభుత్వం**

**-డైరీ ఆవిష్కరణలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి: జనవరి 28 (పల్లె వెలుగు):**

ముస్లిం, మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఎలక్ట్రిసిటీ ముస్లిం అండ్ మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ 2026 ను అమరావతిలోని సచివాలయంలో సహచర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తో కలిసి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., ఉద్యోగ సంఘం నేతలు తమ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలన్నింటినీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇచ్చేది కూటమి ప్రభుత్వమేనని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముస్లిం, ఇతర మైనారిటీ వర్గాల అభివృద్ధి, అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు.అనంతరం మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ.. మైనార్టీ సంక్షేమ బోర్డును మొదటిసారి ఏర్పాటు చేసింది తెలుగు దేశం ప్రభుత్వమే అన్నారు. అదే విధంగా ముస్లింలకు, ఇతర మైనారిటీలకు కూటమి ప్రభుత్వంలోనే రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడో పోతుందో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న సంస్కరణలతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. కడపలో జరిగిన ఇస్తమా వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం రూ.1.25 కోట్లు విడుదల చేసిందని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి సంఘటన ఒక్కటి కూడా లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలతో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసు ఛేదించిన పోలీసులు





**బేతంచర్ల పల్లె వెలుగు (జనవరి 28):--**

బేతంచెర్ల టౌన్ లోని తహసిల్ పేట నందు నివాసము ఉంటున్న కురువ లత కూతురు అయిన కురువ బాల లక్ష్మి ప్రసన్న, వయస్సు 13 సం లు, అను పాప బుధవారం నాడు ఉదయము 09.00 గంటల నుండి ఇంట్లో నుంచి బయటకు వెళ్ళి ఇంటికి రాలేదని, పాప తల్లి చుట్టు ప్రక్కల వెతికిన కనిపించకపోయే సరికి, బుధవారం నాడు ఉదయం11.30 గంటలకు పాప తల్లి బేతంచెర్ల పోలిస్ స్టేషన్ కి వచ్చి పాప కనిపించడం లేదు అని ఫిర్యాదు చెయ్యగా, వెంటనే బేతంచెర్ల .వెంకటేశ్వర రావు గారు, స్పెషల్ టీం లు ఏర్పాటు చేసి బేతంచెర్ల టౌన్ లోని పాత బస్ స్టాండ్ మరియు బస్టాండ్ ల వద్ద ఉన్న జజ కెమెరాల ఆధారముగా ఆ పాప నంద్యాల బస్సు ఎక్కి వెళ్ళినది అని గుర్తించి, వెంటనే నంద్యాల కు స్పెషల్ టీం లను పంపించి నంద్యాల నందు బస్టాండ్ మరియు మెయిన్ సెంటర్ లలో జజ కెమెరాల ఆదారముగా సదరు పాప ఆచూకి కనుగొని, ఆ పాప తల్లి తండ్రులకు అప్పచెప్పడమైనది.ఈ విషయములో పాప కనిపించడము లేదు అని ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి, ఫిర్యాదు ఇచ్చిన 2 గంటల్లోనే, పాప ఆచూకి కనిపెట్టి పాప ను తల్లి తండ్రులను అప్పగించినందుకు పాప తల్లి మరియు బందువులు పోలీస్ ల పని తీరుపట్ల హర్షం వ్యక్తం చేశారు. పాప ఆచూకి కనిపెట్టడం లో కీలక పాత్ర పోషించిన, బేతంచెర్ల వెంకటేశ్వరరావు ,ఎ. రమేష్ బాబు , సిబ్బంది దస్తగిరి, సురేష్, రాజు నాయక్, బాల హుస్సైని, సూర్య లను డోన్ .శ్రీనివాస్ అభినందించారు.

# బేతంచర్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (జనవరి 28):--**

నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ నంద్యాల జిల్లా లోని బేతంచర్ల పోలీస్ స్టేషన్ ను నేడు ఆకస్మికంగా తనిఖీ చేసి మండలం లోని శాంతి భద్రత ల అంశాలపై, పలు రికార్డులకు, పెండింగ్ కేసుల వివరాలు వాటి స్థితిగతులు, కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు, ప్రజా సంబంధాలు, సిబ్బంది విధి నిర్వహణ మొదలగు వాటిని పరిశీలించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో విని, ముఖ్యంగా వృద్ధులు, నిరుపేదలు, మహిళలు వంటి బలహీన వర్గాల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు.అత్యవసర సంఘటనలపై త్వరితగతిన స్పందించేలా ూనూ లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహిళల భద్రత ,సైబర్ క్రైమ్ ,రోడ్డు ప్రమాదాలు, మొదలగు వాటిపై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలని ఆదేశించారు. హైవేలలో రోడ్డు ప్రమాదాల నివారణకు హైవే అథారిటీ సంస్థ, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్, రోడ్డు రవాణా సంస్థ వారి సమన్వయంతో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక చర్యలుతీసుకోవాలన్నారు. డయల్ 100/112 కాల్స్ పై ప్రతిరోజు తప్పనిసరిగా పర్యవేక్షణ చేసి బాధితులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల కోసం పోలీసులు ఉన్నారని భరోసా కల్పించేందుకు శాంతిభద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేయాలని గ్రామాలలో అల్లర్లు, గొడవలు జరగకుండా ప్రజల మధ్య ఐక్యత పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరాలు నియంత్రణకు, నేరస్తులను కనిపెట్టేందుకు జ.జ కేమరాల ప్రాదాన్యతను వివరిస్తూ నిఘా కేమరాలను ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి అని సూచించారు.

# శుభకార్యానికి హాజరైన మాజీ మంత్రి బుగ్గన

**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (జనవరి 28):-**

బేతంచెర్ల పట్టణానికి చెందిన టర్కీ చాంద్ కుమారుడు టర్కీ అక్రమ్ వివాహం గత 15 రోజుల క్రితం జరిగినది. బుధవారం వారి ఇంటి దగ్గరికి వెళ్లి నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన రాష్ట్రం ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, మరియు బుగ్గన వెంట మున్సిపల్ చైర్మన్ జు౦ చలం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తుజావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కాజా



హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, సొసైటీ మాజీ చైర్మన్ రుద్రవరం నారాయణ, ఆర్.టి.ఐ వింగ్ రాఘవేంద్ర రెడ్డి,పబ్లిసిటీ వింగ్ వలి భాష, వైసిపి నాయకులు, సలీం, దక్కి



శేఖర్, మనీ, రఫీ, నూర్ అహ్మద్, షేక్ హుస్సేన్, అల్లబకాష్, షమీమ్, సాహెబ్, అబ్దుల్ రసూల్, సయ్యద్, జహీర్, శాలి, గని, సద్దాం హుస్సేన్, జిలాన్, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, గూని నాగేశ్వరరావు, సురేంద్ర నాయుడు, చింటూ, ముళ్ళ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం 2026 క్యాలండర్ ఆవిష్కరణ





**ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి: నాల్గవ పట్టణ సిఐ విక్రమ్ సింహ**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం నూతన క్యాలండర్ - 2026 ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం కల్లూరు మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. యుజెఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, సహాయ కార్యదర్శి గిలిగిత్త విజయ్ కుమార్, మండల అధ్యక్ష, కార్యదర్శులు మంతా లోకేష్, మధుసూదన్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కల్లూరు తహసీల్దార్ కె. ఆంజనేయులు, నాల్గవ పట్టణ సిఐ విక్రమ్ సింహ ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలండర్ను ఆవిష్కరించారు.అవగాహనతోనే ప్రమాదాల నివారణ క్యాలండర్ ఆవిష్కరణ అనంతరం నాల్గవ పట్టణ సిఐ విక్రమ్ సింహ మాట్లాడుతూ ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.సిఐ చేసిన ముఖ్య సూచనలు: హెల్మెట్ ధారణ: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.మైనర్ల డ్రైవింగ్: తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దు.మద్యం సేవించి డ్రైవింగ్: మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, దీనివల్ల ప్రాణాలకే ముప్పు ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు వి. విజయ్ కుమార్, రమేష్ మరియు పోలీస్, రెవెన్యూ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె గోడ పత్రిక ఆవిష్కరణ

**పల్లె వెలుగు**




కార్మిక వర్గాల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 తేదీన జీవిత బీమా సంస్థ ఉద్యోగులు చేస్తున్న దేశ వ్యాప్త ఒక రోజు సమ్మె డిమాండ్స్ కు సంబందించిన గోడ పత్రికను యూనియన్ నాయకులు బుధవారం మచిలీపట్నం జీవిత బీమా సంస్థ డివిజనల్ కార్యలయం వద్ద విడుదల చేశారు. ఈ సందర్బంగా ఐసీఈయూ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్ కుమార్ మాట్లాడుతూ, కార్మికులు త్యాగాలతో, పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను లేబర్ కోడ్ లుగా మార్పు చేయటానికి నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు,ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ వంటి రంగాలకు చెందిన లక్షలాది మంది కార్మికులు, ఉద్యోగులు ఫిబ్రవరి 12 వ తేదీన దేశ వ్యాప్తంగా సమ్మె పిలుపు ఇచ్చారని పేర్కొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 29-01-2026

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పరిశీలించిన జిల్లా కలెక్టర్





**నాగర్ కర్నూల్,జనవరి 28 (పల్లె వెలుగు) :** మున్సిపల్ ఎన్నికల తొలి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయాలని అభ్యర్థులకు సూచన నామినేషన్ల స్వీకరణ జనవరి 28 నుంచి జనవరి 30 వరకు కొనసాగుతుందని స్పష్టం నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి సహకారం అందించాలని అధికారులకు ఆదేశం. బుధవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్. నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్. నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీల పరిధిలో నామినేషన్ల స్వీకరణకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు వెల్లడి. నామినేషన్ ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచన. నామినేషన్ పత్రాలపై అభ్యర్థులకు సందేహాలు ఉంటే హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించేలా అవగాహన కల్పించాలని ఆదేశం నామినేషన్ దాఖలుకు అవసరమైన పత్రాలపై ముందుగానే స్పష్టమైన సూచనలు ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం. ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని సూచన. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తాహసిల్దార్ తబితా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వెల్దండ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం



**వెల్దండ జనవరి 28 ప్రతినిధి/ రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):** వెల్దండ మండల రిక్రియేషన్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన యెన్నం శ్రీనివాస్ రెడ్డిని బుధవారం గణేష్ యూత్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ యూత్ సభ్యులు మాట్లాడుతూ.. శ్రీనివాస్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అనుభవించాలని అన్నారు. అనంతరం సన్మానించిన యూత్ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, బడక రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, అనిల్ కుమార్, శ్రీకాంత్, లోకేష్, పృథ్వీరాజ్, మట్ట సాయిబాబా గౌడ్, పుట్ట శివకుమార్, శివ గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతిభ పునస్కారాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలి

### సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్




**వెల్దండ జనవరి 28 పల్లె వెలుగు దినపత్రిక:** తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ. 2.2 కోట్ల రూపాయలతో 'చదువుకో తెలంగాణ'కార్యక్రమంలో భాగంగా అందిస్తున్న ప్రతిభా పురస్కారం అవార్డులను పేద విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వెల్దండ మోడల్ స్కూల్ లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రవేశపెట్టిన ప్రతిభ పురస్కారం స్కీం బ్రోచర్ ను పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ ఆధ్వర్యంలో సర్పంచ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి టాపర్ కు రూ. 5 లక్షలు, జిల్లా టాపర్ కు రూ. 2 లక్షలు, నియోజకవర్గ టాఫర్ కు రూ. లక్ష, మండల స్థాయి టాప్ మార్కులకు రూ. 10 నగదు బహుమతిని అందజేస్తారని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సేల్స్ మేనేజర్ దూళ్ళ శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాసులు, వార్డు సభ్యులు, నాయకులు పుల్లయ్య, తిరుపతిరెడ్డి, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# డీసీఎం - కారు ఢీ వ్యక్తి అక్కడికక్కడే మృతి



**వెల్దండ జనవరి 28 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామ సమీపంలో బుధవారం హైదరాబాద్ - శ్రీశైలం ప్రధాన రహదారిపై డీసీఎం- కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం.. ఆమనగల్ నుంచి కల్వకుర్తి వైపు వస్తున్న కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం చరికొండ గ్రామానికి చెందిన వల్లపు దాసు .వెంకటేష్ (30) అక్కడికక్కడే మృతి చెందారు. డీసీఎం డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానిక ప్రజలు తెలిపారు. అనంతరం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. మృతుని తల్లి వల్లపు దాసు అలివేలు ఘటన స్థలానికి వచ్చి చూడగా , కారులో నుంచి ఎగిరిపడి తన కుమారుడు నడిరోడ్డుపై పడి తల పగిలి విగతాజీవిగా పడి ఉండడం చూసిన తల్లి కన్నీరు మున్నీరయ్యారు. అతివేగంతో డీసీఎం నడిపి ప్రమాదానికి కారణమైన వ్యక్తి కేశంపేట మండలం ,వేముల నర్వ గ్రామానికి చెందిన వెంకటేష్ పై తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్సై కురుమూర్తి ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# మాదిగల ఐక్యవేదిక అధ్యక్షుడిని సన్మానించిన.. సర్పంచ్

### కుప్పగన్న సర్పంచ్ మోక్తాల రమేష్



**వెల్దండ జనవరి 28 ప్రతినిధి:** రామానుజన్, పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండల మాదిగల ఐక్యవేదిక నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దూల సామేల్ ను బుధవారం కుప్పగండ్ల గ్రామ సర్పంచ్ మొక్తాల రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామెల్ గారు జీవితంలో మరిన్ని ఉన్నత పదవులు అనుభవించి, ప్రజా సేవలో మరింత చురుకుగా పాల్గొనాలని అన్నారు. మేధావులు, విద్యావంతులు జాతి ప్రయోజనాల కోసం ఎప్పుడు ముందుండాలని చెప్పారు. ఈ సందర్భంగా సన్మానించిన సర్పంచ్ రమేష్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పగండ్ల గ్రామ యువ నాయకులు రమేష్, మరియు గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.

# రెండు కుటుంబాల మధ్య జరిగిన సంఘర్షణను రెండు కులాలకు అందించడం ఎంతవరకు సబబు



**ఆదోని (పల్లె వెలుగు):** కర్నూల్ జిల్లా, గూడూరు మండలం, పొన్నకల్ గ్రామానికి చెందిన 15 సంవత్సరాల వయసు కలిగిన కురువ సామాజిక వర్గానికి చెందిన 10వ తరగతి చదువుతున్న మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన బోయ సామాజిక వర్గానికి చెందిన బోయ హరికృష్ణ మరియు అతని స్నేహితుల సహకారంతో ప్రేమ పేరుతో కిడ్నాప్ చేసి అన్నవరం దేవస్థానం నందు వివాహం చేసుకొని శారీరకంగా మానసికంగా వేదనకు గురి చేయడం జరిగిందిన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారత కమిటీ డైరెక్టర్ చాగి మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కర్నూలు ఎంపీ నాగరాజు పై వాల్మీకి సోదరులు ఆరోపణలు చేయడం సరికాదనన్నారు. రెండు కుటుంబాల మధ్య చోటుచేసుకున్న సమస్యను ఎంపీ నాగరాజు ఆపాదించడం సరికాదన్నారు. కులమతాలకు అతీతంగా అందరి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎంపీ పై విమర్శలు చేయడం మంచిది కాదన్నారు. బీసీలందరు ఐక్యమత్యంగా ఉండాలని కోరుకునే వ్యక్తి నాగరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున ఎం. డి హల్లి సర్పంచ్ సుధాకర్, ఎల్లర్తి మల్లికార్జున అనిల్ కుమార్ గజేల్లి పూజారి రాంలింగ వాల్మీకి నాయకులు,కురువ సోదరులు &తదితరులు పాల్గొన్నారు.

# ఆదోనిలో నూతనంగా 'పికల్ బాల్' కోర్టు ప్రారంభం




ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన ఆదోని ఇంచార్జ్ నాయకర్ మల్లికార్జున (మల్లప్ప).



**ఆదోని (పల్లె వెలుగు):** ఈరోజు ఆదోని పట్టణంలోని క్రీడా ప్రేమికులకు మరియు యువతకు సరికొత్త ఉత్సాహాన్నిచ్చేలా, ఎమ్మిగనూరు రోడ్డులోని ఆర్ ఆర్ స్పోర్ట్స్ బాక్స్ క్రికెట్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన "పికల్ బాల్" కోర్టును బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదోని జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్ప మరియు నాయకులు శ్రీనివాసులు హాజరై, రిబ్బన్ కట్ చేసి క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. జనసేన ఇంచార్జ్ మల్లప్ప మాట్లాడుతూ, ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో శారీరక దృఢత్వం మరియు మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. విదేశాలలో మరియు మెట్రో నగరాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'పికల్ బాల్' ఆటను ఆదోని ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రాంగణ నిర్వాహకులు (యజమానులు) రామకృష్ణ మరియు రాజేష్ తో పాటు వారి మిత్రబృందం సభ్యులైన కలందర్, ప్రవీణ్, అశోక్, లతీఫ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు...

ఇది టెన్నిస్, బ్యాడ్మింటన్ మరియు టేబుల్ టెన్నిస్ కలయికతో కూడిన వినూత్న క్రీడ. అన్ని వయసుల వారు సులభంగా ఆడేందుకు వీలుగా ఉంటుంది. శారీరక వ్యాయామానికి మరియు స్నేహపూర్వక పోటీలకు ఇది ఒక అద్భుతమైన వేదిక. వేదిక మరియు సంప్రదింపు వివరాలు ఆదోనిలోని ఎమ్మిగనూరు రోడ్డులో ఉన్న ఆర్ఆర్ స్పోర్ట్స్ బాక్స్ క్రికెట్ సెంటర్‌లో ఈ కోర్టు అందుబాటులో ఉంటుంది. క్రీడకు సంబంధించిన నియమాలు, మెంబర్‌షిప్ లేదా ఇతర పూర్తి వివరాల కోసం ఆసక్తి గల వారు ఈ క్రింది బి బాక్స్ క్రికెట్, ఎమ్మిగనూరు రోడ్డు, ఆదోని.

# భూ కేటాయింపులే ప్రధానం మంత్రి మండలి నిర్ణయం

-విద్యుత్ ప్రాజెక్టులకు 5975.64 ఎకరాలు

-ఎలక్ట్రిసిటీ డ్యూటీ పెంచేందుకు బిల్లు



**అమరావతి బ్యూరో (పల్లె వెలుగు):**
భూ కేటాయింపులే ప్రధానంగా రాష్ట్ర మంత్రిమండలి సమావేశం బుధవారం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ విద్యుత్ ప్రాజెక్టులకు 5975.64 ఎకరాలు కేటాయించారు. సోలార్, కంప్రెస్డ్ బయోగ్యాస్(సిబిజి) ప్లాంట్లకు లీజు పద్ధతిలో ఈ కేటాయింపులు చేసినట్లు అధికారికంగా తెలిపారు. మంత్రి మండలి సమావేశ అజెండాలో మొత్తం 32 అంశాలు ఉండగా, వాటిలో 24 అంశాటు భూ కేటాయింపులకు సంబంధించినవే కావడం గమనార్హం, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమాచార, పౌరసంబంధాల శాఖమంత్రి కొలుసు పార్ధసారధి ఆ శాఖ డైరెక్టర్ విశ్వనాథన్‌తో కలిసి విలేకరులకు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ(సవరణ) బిల్లు-2025ను రాష్ట్రశాసనసభలో ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఎపి ఎలక్ట్రిసిటీ డ్యూటీ(సవరణ) ఆర్డినెన్స్-2025 స్థానంలోకి ఇది వస్తుందన్నారు. గతంలో 6పైసలుగా ఉన్న సుంకాన్ని వైసిపి ప్రభుత్వం రూపాయికి పెంచింది. దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించడంతో పెంచిన సుంకం వసూలు చేసే అంశంపై హైకోర్టులో వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చట్ట సవరణ చేస్తున్నామని, దీనివల్ల ఇప్పటికే వసూలు చేసినవాటికి చట్టబద్ధత రావడమే కాకుండా భవిష్యత్తులో గందరగోళం ఉండదని మంత్రి పార్ధసారధి చెప్పారు. రాష్ట్రంలో వివిధ దశల్లో ఉన్న 2.61లక్షల ఇళ్లను జూన్ నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించేందుకు అవసరమైన రూ.4, 451కోట్లను హడ్కో నుంచి టిడ్కో రుణం పొందేందుకు ప్రభుత్వ హామీ కల్పించిందన్నారు. పిఎంఎవై-1 కింద ఇళ్లు, స్థలాలు కావాలని 10 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 7.50లక్షల వరకూ అర్హులుగా ఉండొచ్చని మంత్రిమండలి అభిప్రాయ పడినట్లు చెప్పారు. 2029 నాటికి రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలందరికీ శాశ్వత గృహాలు, ఇళ్ల స్థలాలు సమకూర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో పెన్షన్ పొందుతున్న తల్లిదండ్రులు ఇద్దరూ మరణిస్తే మైనర్‌పిల్లలకు పెన్షన్ అందించేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన 71.63లక్షల క్యూబిక్ మీటర్ల రాయికోసం 902 కొండను తవ్వేందుకు మెఘా కంపెనీకి అనుమతి ఇచ్చామన్నారు. ఎపి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ హడ్కో నుంచి రూ.900కోట్ల ప్రత్యేక గడువు రుణం పొందేందుకు ప్రభుత్వ హామీ ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అథ్లెట్ జ్యోతికి ప్రోత్సాహం.అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత యర్రాజీ జ్యోతి డిగ్రీ పూర్తిచేసిన తర్వాత అర్హతను బట్టి ప్రభుత్వంలో గ్రూప్-1హోదాలో ఉద్యోగం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. విశాఖపట్నంలో 500 చదరపు గజాల నివాస స్థలం కేటాయించడంతో పాటు రూ.85లక్షల నగదు ప్రోత్సాహకం, విదేశీ శిక్షణ, ఆహారం, ఇతర అవసరాల కోసం రూ.43 లక్షల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించామన్నారు. విద్యుత్ ప్రాజెక్టులకు భూ కేటాయింపులు ఇలా విద్యుత్ ప్రాజెక్టుల కోసం 5975.64 ఎకరాలను 33 ఏళ్లపాటు ప్రభుత్వ, ప్రైవేట్ భూములను రిలయన్స్ కంపెనీకి, ఎపి సోలార్ పవర్ కార్పొరేషన్‌కు అప్పగించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందని మంత్రి పార్ధసారధి చెప్పారు. రిలయన్స్ కంపెనీ రాష్ట్రంలో 500 కంప్రెసడ్ బయోగ్యాస్(సిబిజి) ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు రాష్ట్రప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుందని మంత్రి పార్ధసారధి చెప్పారు. రోజుకు ఒక టన్ను సామర్థ్యం ప్లాంట్లకు న్యాపియర్ గ్రాస్ పెంచేందుకు 40 ఎకరాలు భూమి అవసరమని తెలిపారు. రిలయన్స్ కంపెనీ ప్రకాశం జిల్లాలో ఇప్పటికే స్థాపించిన ప్రాజెక్టుల కోసం కొనకమెట్లలో 1069.15 ఎకరాల ప్రభుత్వ భూమి, పిసిపల్లి మండలం పెదైర్లపాడులో 475.57 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏడాదికి రూ.15వేల చొప్పున 30 ఏళ్ల లీజు పద్ధతిలో కేటాయించేందుకు ఆమోదం. నెడ్‌కాప్ ద్వారా ఈ భూ బదలాయింపు జరుగుతుంది. సోలార్ ప్రాజెక్టుల కోసం అనంతపురం జిల్లా తాడిపత్రి మండలంలోని తలారిచెరువు, అలూరు గ్రామాల్లో 2648.08 ఎకరాల ప్రభుత్వ భూమిని 33 ఏళ్లపాటు లీజు ప్రాతిపదికన ఎపి సోలార్‌పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటేడ్‌కు కేటాయించేందుకు ఆమోదించినట్లు చెప్పారు. 100 మెగావాట్ల అల్ట్రామెగా సోలార్ పవర్ ప్రాజెక్టుల కోసం అన్నమయ్య జిల్లాలోని తుముకుంట, వేలిగల్లు గ్రామాల్లో 1240.57 ఎకరాలు, నంద్యాల జిల్లా గాడివేములా మండలం గాని గ్రామంలో 542.27ఎకరాల ప్రభుత్వ భూమిని లీజుకు అప్పగించేందుకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. పోర్టులకు భూ కేటాయింపులు నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోర్ట్ దక్షిణభాగంలో కంటైనర్ కాంప్లెక్స్, రైలు రోడ్డు కనెక్టివిటీ కోసం కొన్ని ద్వీపాలు అవసరమయ్యాయని, తెలిపారు. అటవీ భూమిని వాడుకున్నందుకు బదులుగా, జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఉన్న 'గయాలు' లేదా 'కొండపోరంబోకు' భూములను అటవీశాఖకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. రాపూరు మండలంలోని పంగిలిలో 216 ఎకరాలు, వరికుంటపాడులో 230 ఎకరాలు, కొండపురం మండలం తురుపు యొఱ్ఱబల్లి గ్రామంలోని 468.06 ఎకరాలు, సీతారామపురం మండలం దేవరాజు-సురయపల్లి గ్రామంలోని వివిధ సర్వే నెంబర్లలోని 55.82 ఎకరాలు, ఉదయగిరి మండలంలోని ఎల్‌పిఎంలో 87.97 ఎకరాలను అటవీశాఖకు బదిలీ చేశారు. రామాయపట్నం పోర్ట్ ఇండిస్ట్రియల్ హబ్ కోసం గూడ్లూరు మండలం రావురు, చెవురు గ్రామాల్లో 95.67 ఎకరాలను ఎపి మారిటైమ్ బోర్డుకు మార్కెట్ విలువ ప్రకారం కేటాయించేందుకు నిర్ణయం. రాజకీయ పార్టీ కార్యాలయాలకు గరిష్టంగా 50 సెంట్లు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో జాతీయ, రాజకీయ పార్టీలు, లేదా గుర్తింపు పొందిన రాష్ట్ర రాజకీయ పార్టీలకు సొంత భూమి, భవనం లేకపోతే ప్రభుత్వ భూమిని లీజు ప్రాతిపదికన కేటాయించేందుకు 2017 డిసెంబర్ 8వ తేదిన విడుదల చేసిన జివో 575ను సవరించారు. సవరణ ప్రకారం గతంలో గరిష్టంగా ఉన్న 0.30 ఎకరాలకు బదులుగా 0.50 ఎకరాలకు కేటాయించేందుకు అనుమతి. ఏడాదికి రూ.1000ల చొప్పున లీజుకుకు ఇచ్చేందుకు నిర్ణయం. ఇతర భూ కేటాయింపులు. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం వలసపల్లి గ్రామంలో 6.09 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యూఢిల్లీలోని కేంద్రీయ విద్యాలయ సంఘటన్, కేంద్రీయ విద్యాలయ స్కూల్‌ను సివిల్ సెక్టార్‌లో ఏర్పాటు చేసేందుకు ఉచితంగా భూ కేటాయింపు. .కర్నూల్ జిల్లా యెమ్మిగనూర్ మండలం బనవాసి గ్రామంలో 77.37 ఎకరాల ప్రభుత్వ భూమిని మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు ఎపిఐఐసికి ఉచితంగా కేటాయింపు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం, నందకోట గ్రామంలో 12.59 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్యూజ్‌మెంట్ థీమ్ పార్క్‌తో కూడిన ఫైవ్‌స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్ అభివృద్ధి కోసం ఎపి పర్యాటక సంస్థకు బదిలీ చేసేందుకు ఆమోదం. .గుంటూరులోని శిల్పారామానికి చెందిన 1.47 ఎకరాల భూమిని రఘురామ్ హ్యూమ్ పైప్స్ ప్రైవేట్ లిమిటేడ్‌కు అప్పగించేందుకు నిర్ణయం. .చిత్తూరు జిల్లా పలమనేరులోని లైవ్‌స్టాక్ రీసెర్చ్ స్టేషన్‌కు చెందిన 33 ఎకరాల భూమిని శ్రీ వెంకటేశ్వర వెటరినరీ యూనివర్సిటీ నుంచి పలమనేరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి బదిలీ చేసేందుకు నిర్ణయం. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీని స్థాపించేందుకు పరిహారం మొత్తం చెల్లించాలని నిర్ణయం. .ద్వారక తిరుమలలో 2 ఎకరాల భూమిని సాయిబాబా ఆలయ అభివృద్ధికోసం కోచర్లకోట లలితమ్మ రూ.60లక్షలకు కేటాయింపు.విశాఖపట్నంలో యెండాడ గ్రామంలో 9.04 ఎకరాల ప్రభుత్వ భూమిని హైదరాబాద్‌లోని ఆసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ(ఎఐజి) ఆస్పత్రి చైర్మన్‌కు మార్కెట్ విలువ లేదా ఎకరానికి రూ.5కోట్లకు సాధారణ షరతులకు లోబడి కేటాయింపు.

# పవర్ టెక్నాలజీ హబ్‌గా ఇండియా

**న్యూఢిల్లీ బ్యూరో (పల్లె వెలుగు):**



గ్రామీణ ఉపాధి కల్పన కోసమే జిఆర్ఎఎంజి చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభిస్తూ బుధవారం ఆమె ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముర్ము మాట్లాడుతూ దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని చెప్పారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పిఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామని చెప్పారు.పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం నాలుగు కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ కింద గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. 'పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. 10 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోంది. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లతో సేవలు విస్తరించాం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్ల మందికి ఉచిత వైద్య సేవలందిస్తున్నాం. గతేడాది 2.5 కోట్ల మందికి ఉచిత వైద్యం అందించాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే ఇండియా అగ్రస్థానంలో నిలిచింది. ఆక్వా, పాల ఉత్పత్తుల్లో ఇండియా ముందంజలో ఉంది' అని పేర్కొన్నారు.దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని. గత 11 ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు. 'అవినీతి కట్టడితో ప్రభుత్వం ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జిఎస్టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12 లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ దేశం దూసుకెళ్తోంది. దేశం పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో ఇండియాను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం.. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్లో సైనికుల సత్తా చాటారు. ఇండియాపై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తరువాత దేశ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా ఇండియా దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయం సమృద్ధి సాధించాలి. ముద్ర యోజనతో చిరు వ్యాపారులకు భారీగా రుణాలు ఇచ్చాం. పిఎం విశ్వకర్మ యోజనతో 20 లక్షల మందికి శిక్షణ ఇస్తున్నాం' అని తెలిపారు. జిఆర్ఎఎంజి చట్టంపై ప్రతిపక్షాల ఆందోళన జిఆర్ఎఎంజి చట్టంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తున్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. ప్లకార్డులు చేబూని తమ స్థానాల్లో నిల్చొని చట్టానికి వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తించారు.

# గిరిజన సాంప్రదాయ రీతుల్లో సమ్మక్క సారక్క జాతర

28-31 తేదీల మధ్య నిర్వహణ





**(పల్లె వెలుగు):**
తెలంగాణ పల్లె పల్లెల్లో జాతరలు జరుగుతున్నాయి. వాటిలో కొన్ని మాత్రమే ప్రముఖంగా కనిపిస్తాయి. సమ్మక్క సారక్క జాతర అనేది ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన మేడారంలో జరిగే ఒక గిరిజన జాతర. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. వివిధ రాష్ట్రాల నుంచి పది కోట్ల మందికి పైగా హాజరవుతారని అంచనా. ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన జాతర ఈనెల 28-31 తేదీల మధ్య జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్భాందవులుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారతదేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారీ సమ్మక్క-సారక్క . ఈ జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ తండోపతండాలుగా తరలి వస్తారు. కోడి పందేలు, జూదం, పేకాట, అస్లీల నత్యాలు హోరెత్తించే పందెం రాయుళ్లకు, బెట్టింగ్ బంగారాజులకు, అల్ట్రా కల్చర్ కు భిన్నంగా తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటి చెప్పే విధంగా జాతరలు జరుగుతున్నాయి.

# నిర్వాసితులకు మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం ఇవ్వాల్సిందే

**(అనకాపల్లి జిల్లా) (పల్లె వెలుగు):**




బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా అనకాపల్లిలోని దొడ్డి రామునాయుడు కార్మిక కర్షక నిలయంలో బుధవారం 'మాభూమి- మా హక్కు- మా ఊపిరి' అంశంపై సదస్సు నిర్వహించారు. ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్య వక్తగా కృష్ణప్రసాద్ హాజరై మాట్లాడారు. ఎన్నో రైతు ఉద్యమాలు, రైతు మరణాలు అనంతరం యుపిఎ-2 ప్రభుత్వం.. 2013 భూ సేకరణ చట్టం తెచ్చిందన్నారు. కానీ, మోడీ ప్రభుత్వం 2014లో ల్యాండ్ ఎక్విజిషన్ ఆర్డినెన్స్ ద్వారా కలెక్టర్లతో జిల్లాలో సుమారు 25 వేల ఎకరాలను బలవంతంగా సేకరించిందని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు మార్కెట్ రేటులోనే గ్రామీణ ప్రాంతాల్లో నాలుగు రెట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు రెట్లు నష్టపరిహారం ఇవ్వడంతోపాటు రీసెటిల్మెంట్, ఏ ప్రాజెక్టుకు భూమి తీసుకున్నారో ఆ ప్రాజెక్టులో ఉపాధి కల్పించాల్సి ఉందని మూడు వ్యవసాయ చట్టాలను రద్దుచేసినట్లు ప్రకటించినా వీటిని పరోక్ష:గా అమలు చేస్తోందన్నారు. విద్యుత్ సంస్కరణల బిల్లు, కార్మిక చట్టాల కుదింపు, ఇన్స్యూరెన్స్, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణతో ప్రజలను, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని, కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ భూములను కారు చౌకగా కట్టబెడుతున్నారని విమర్శించారు. పర్యావరణ అనుమతులు లేని అదాని, బల్క్ డ్రగ్, మిట్టల్ వంటి విధ్వంసకర ప్రైవేటు కంపెనీలకు మోడీ వర్చువల్ విధానంలో ప్రారంభించడం క్రిమినల్ వయోలేషన్ చేయడమే అన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో తహశీల్దార్, కలెక్టరేట్ కార్యాలయాల వద్ద అన్ని వర్గాల బాధితులు ఆందోళనలు రైతుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడుతున్న రైతు సంఘం నాయకుడు అప్పలరాజు అరెస్టు రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. కృష్ణ ప్రసాద్ ఆంగ్ల ప్రసంగానికి ఎల్ఐసి పూర్వపు ఉద్యోగి మళ్ల చంద్రశేఖర్ తెలుగులో అనువదించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం మాట్లాడుతూ రిపబ్లిక్ డే సందర్భంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ జిల్లాలో భూములను ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేసేలా ప్రకటన చేయడం దురదృష్టకరం అన్నారు. జిల్లాలో చిన్న సన్న కారు రైతులు, మత్స్యకారులు ఉన్నారని, వారిని అభివృద్ధి చేయాల్సిన పాలకులు అందుకు భిన్నంగా వ్యవహరించడం తగదన్నారు. ఈ సదస్సులో సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న, ఎపి రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయనబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకర్రావు, సిపిఎం మండల కన్వీనర్ గంట శ్రీరామ్, అనకాపల్లి, అచ్యుతాపురం, నక్కపల్లి నిర్వాసితుల సంఘం నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గన్నారు.

12

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

గురువారం 29-01-2026

## సంపాదకీయం

# మూగవోయిన 'భారతీయ వాణి'



ఒకప్పుడు మన 'ఆకాశవాణి' వార్తలను భారతీయులే అంతగా విశ్వసించేవారు కాదు. తాజా, నిష్పాక్షిక వార్తలకు బీబీసీపైనే ఆధారపడేవారు. నిష్పాక్షిక వార్తలు, పదునైన విశ్లేషణలతో గ్రామీణ రైతాంగం మొదలు దౌత్యవేత్తల వరకు తనకొక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న మార్క్ టలీ మృతితో ఒక దిగ్గజ పాత్రికేయుడు చరిత్ర పుటల్లోకి జారిపోయారు. నిత్య నూతన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం మన ధరిత్రిని ఒక కుగ్రామంగా మార్చివేసింది. సువిశాల ప్రపంచంలో ఎల్లెడలా ఉన్న సంఖ్యానేక ప్రవాస భారతీయులు తమ మాతృభూమి సమాచారాన్ని కొన్ని నిమిషాల వ్యవధిలోనే తెలుసుకోగలుగుతున్నారు. సంభవిస్తోన్న సంఘటనలు, పరిణామాలపై వార్తలు, విశ్లేషణాత్మక కథనాల కోసం కేవలం ఒక్క సమాచార వ్యవస్థపైనే ఆధారపడకుండా వివిధ సమాచార వ్యవస్థలు, వార్తా వనరులను సమర్థంగా వినియోగించుకుంటున్నారు. ఒకప్పుడు మన 'ఆకాశవాణి' వార్తలను భారతీయులే అంతగా విశ్వసించేవారు కాదు. తాజా, నిష్పాక్షిక వార్తలకు బీబీసీపైనే ఆధారపడేవారు (తన మాతృమూర్తి ఇందిరాగాంధీ హత్యోదంతాన్ని బీబీసీలో విన్న తరువాత మాత్రమే రాజీవ్‌గాంధీ విశ్వసించారు). భారత్‌లోనే కాకుండా, విదేశాలలో ఉన్న భారతీయులే కాకుండా, మన ఇరుగు పొరుగు దేశాల ప్రజలు సైతం బీబీసీ హిందీ వార్తలకు నిత్యం నిరీక్షించేవారు. ప్రపంచవ్యాప్తంగా అద్వితీయ విశ్వసనీయత పొందిన మీడియా సంస్థ బీబీసీ. భారత్‌లో ఆ ప్రతిష్ఠాత్మక సంస్థ ప్రతినిధి మార్క్ టలీ. ఆయన భారతీయ దృక్కోణంలో వార్తా సేకరణ, వార్తా విశ్లేషణ చేసేవారు. ఈ విశిష్ట పాత్రికేయం కారణంగా భారతీయులు, మన ఇరుగు పొరుగు దేశాల ప్రజలు బీబీసీని విశేషంగా విశ్వసించారు. ఈ దేశాలలో అసంఖ్యాక ప్రజానీకానికి మార్క్ టలీ అనేది పరిచయం అవసరం లేని పేరుగా సువిఖ్యాతమయింది. నిష్పాక్షిక వార్తలు, పదునైన విశ్లేషణలతో గ్రామీణ రైతాంగం మొదలు దౌత్యవేత్తల వరకు తనకొక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న ప్రసార ప్రముఖుడు మార్క్ టలీ. ఆయన మృతితో ఒక దిగ్గజ పాత్రికేయుడు చరిత్ర పుటల్లోకి జారిపోయాడు. సమయ వ్యత్యాసం కారణాన, భారతదేశ కాలమానంలో సాయంత్రం ఏడున్నర గంటలకు ప్రసారమయ్యే బీబీసీ వార్తలు వినేందుకు గల్ఫ్ దేశాలలోని ప్రవాస భారతీయులు తమ ఓవర్ టైంను సైతం వదులుకునేవారు అంటే నమ్మవలసిన నిజం. విశ్వసనీయ సమకాలీన రాజకీయ, సామాజిక విశ్లేషకుడుగా జనకోటి హృదయాలను గెలుచుకున్న మార్క్ టలీ బీబీసీ 'వాయిస్ ఆఫ్ ఇండియా'గా ప్రఖ్యాతుడయిన పాత్రికేయుడు. మార్క్ టలీ జన్మతః బ్రిటిష్ జాతీయుడు. అయినా భారతావని గుండె చప్పుడును భారతీయ పాత్రికేయుల కంటే ఎక్కువగా అర్థం చేసుకున్న 'భారతీయ పౌరుడు' ('నేను ఏ రెండు దేశాల భారత్, బ్రిటన్ కు చెందినవాడినని భావిస్తానో, ఆ రెండు దేశాల పౌరుడిని అయ్యాను' అని టలీ ఆనందంగా చెప్పేవారు). బీబీసీ నియమాల ప్రకారం ఒక వార్తా కథనం 300 వాక్యాలకు మించకూడదు, అయినా ఆ పరిధిలో కూడా ఆయన సంచలనాత్మక వార్తలతో ప్రభంజనం సృష్టించారు. 1965 భారత్‌పాకిస్థాన్ యుద్ధం, 1971లో బంగ్లాదేశ్ విముక్తి సమరం, అత్యవసర పరిస్థితి ప్రకటన, పాకిస్థాన్‌లో జనరల్ జియా సైనిక పాలన, జుల్ఫికర్ భుట్టో మరణ శిక్ష, బంగ్లాదేశ్ పితామహుడు ముజిబుర్ రహ్మాన్ హత్య, ఇందిర, రాజీవ్‌గాంధీ దురంతాలు, పంజాబ్‌లో ఉగ్రవాదం, ఆపరేషన్ బ్లూ స్టార్, శ్రీలంకలో తమిళుల వేర్పాటువాదం, అఫ్ఘానిస్థాన్‌పై సోవియట్ దురాక్రమణ, ఇస్లామిక్ జిహాద్, భోపాల్ గ్యాస్ లీక్, ఢిల్లీ అల్లర్లు, బాబ్రీ మసీదు ధ్వంసం మొదలైన చరిత్రాత్మక ఘటనల గురించి వార్తలు మరెవ్వరి కంటే కూడా ముందుగా ప్రపంచానికి అందజేసిన విలేఖరి మార్క్ టలీ. ఫోన్లు కాదు కదా, కనీస రవాణా సదుపాయాలు కూడా లేని ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలోని ఆదివాసులపై పోలీసు కాల్పులు జరిపారు. మృతుల సంఖ్య విషయమై ఆ కాలంలో టలీ లేవనెత్తిన సందేహాన్ని నివృత్తి చేసుకోవడానికి జాతీయ నాయకుడు జార్జి ఫెర్నాండెజ్ ఆదిలాబాద్ అడవులకు వెళ్లే ప్రయత్నం చేశారు (ఆదిలాబాద్‌లో రైలు నుంచి దిగిన వెంటనే ఆయన్ను పోలీసులు అరెస్టు చేశారు). తనపై జరుగుతోన్న కుట్రను 'ఆకాశవాణి' ద్వారా ప్రజలకు వివరించేందుకు అవకాశం ఇవ్వలేదని 1984లో ఎన్టీఆర్ ఆవేదన చెందగా, నాటి ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిణామాలపై మార్క్ టలీ వెలువరించిన వార్తలు, విశ్లేషణలు జాతీయ స్థాయిలో రాజకీయాలపై ప్రభావం చూపాయి. తన పుస్తకం 'ఇండియా ఇన్ స్లో మోషన్'లో వారణాసి తివాచీల పరిశ్రమలో బాలకార్మికుల దురవస్థల గురించి ఎంత విమర్శనాత్మకంగా వివరించారో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ అభివృద్ధి కొరకు చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషినీ అంతే ప్రశంసనీయంగా టలీ వివరించారు. అరచేతిలో అనంత సమాచారం అందుబాటులో ఉన్న ప్రస్తుత తరానికి నిన్నటి కాలంలో సమాచార వ్యాప్తిలో రేడియో నిర్వహించిన పాత్ర గురించి తెలియదు. సామాజిక, రాజకీయ చైతన్య స్రవంతిలో బీబీసీ వార్తలు, జనరంజక వార్తలకు చెవులు కోసుకున్నవారు ప్రస్తుతం వయోభారంతో చెవులు వినబడని స్థితికి చేరుకున్నారు. పాత్రికేయ రంగంలో వృత్తి ప్రమాణాలు, నైతిక విలువలు లుప్తమైన ప్రస్తుత కాలంలో మార్క్ టలీని స్మరిస్తూ నివాళులు అర్పించేవారు ఎంతమంది ఉన్నారు?

# ఆదివాసీల అస్తిత్వ పతాక 'మేడారం'

(పల్లె వెలుగు): మారుమూలన ఉన్న ఓ వనారణ్యం రెండేళ్లకోసారి జనారణ్యమై భాసిల్లడానికి జాతరలోని విభిన్నతే కారణం. స్వచ్ఛమైన ప్రకృతి ఒడిలో ఈ జాతర నాలుగు రోజుల పాటు సాగుతుంది. ఆదివాసీల అరుదైన పూజా విధానాలతో, తీరొక్క మొక్కులతో అబ్బురపరుస్తుంది. మేడారం జాతరను ఎన్నిసార్లు చూసినా, అక్కడి ఆదివాసీ సంప్రదాయాలతో ఎన్నిసార్లు సహానుభూతి చెందినా తనివి తీరదు. ప్రతీసారి ఏదో ఒక విభిన్నత అనుభవంలోకి వచ్చి భావోద్వేగాన్ని కలిగిస్తుంది. తెలంగాణ నేల స్వభావానికి, సాంస్కృతిక వైభవ పరంపరకు మేడారం నిలువెత్తు ప్రతీక. మూలవాసుల అస్తిత్వానికి పతాక చిహ్నమై, ప్రకృతితో పెనవేసుకున్న వారి ఆచార వ్యవహారాలకు సంకేతమై శరీరాన్ని రోమాంచితం చేస్తుంది. మేడారం జాతర రెండేళ్లకోసారి జరిగే పండుగ మాత్రమే కాదు, అది ఒక జీవన విధానం. ప్రకృతిలోకి ప్రయాణం చేసి పొందే తాదాత్మ్యత. అక్కడేదో మహత్తు ఉంది. మేడారంలో కొలువైన సమ్మక్క, సారలమ్మలకు సంబంధించి జనశ్రుతుల్లో అనేక గాథలు ప్రచారంలో ఉన్నాయి. వాళ్లు కోయ పాలకులని, కాకతీయులకు సామంతులని, కప్పం కట్టలేక ప్రజల కోసం వారిని ఎదిరించి యుద్ధంలో ప్రాణాలను త్యజించిన వీరులనీ కథనాలు ప్రచారంలో ఉన్నాయి. మరోవైపు వాళు పుట్టు దేవతలని, చల్లని తల్లులని, కోరిన కోర్కెలు తీర్చే దైవాలని ఆదివాసీలు కథలు కథలుగా చెప్పుకుంటారు, తమ ఇలువేల్పులుగా కొలుస్తారు. ఇప్పటికే ప్రాచుర్యంలో ఉన్న కథనాలకు తోడుగా, కాలక్రమంలో అనేక కొత్త కథనాలూ వ్యాఖ్యానాలూ పుట్టుకువస్తున్నాయి. ఎన్ని ప్రచారాలు, కథనాలు ఉన్నా సమ్మక్క సారలమ్మలు... భక్తకోటి గుండెల్లో దైవాలుగా వెలుగొందుతున్నారు. కోరిన కోర్కెల్ని తీర్చే మహిమాన్విత శక్తులుగా, వీరత్వానికి ప్రతీకలుగా విరాజిల్లుతున్నారు. పోరాటాలకు, ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తున్నారు. మేడారం మొన్నటివరకు కనీసం గ్రామ పంచాయతీ కూడా కాదు. ఊరట్టం అనే పంచాయతీలో ఆవాస గ్రామం. పట్టుమని వెయ్యి మంది జనాభా కూడా లేని ఓ మారుమూల పల్లె. కానీ అక్కడ కొలువైన వనదేవతల మూలంగా ఆ పల్లె రెండేళ్లకోసారి కోటి మందిని తన దగ్గరకు రప్పించుకుంటుంది. మారుమూలన ఉన్న ఓ వనారణ్యం.. రెండేళ్లకోసారి జనారణ్యమై భాసిల్లడానికి జాతరలోని విభిన్నతే కారణం. స్వచ్ఛమైన ప్రకృతి ఒడిలో ఈ జాతర నాలుగు రోజుల పాటు సాగుతుంది. ఆదివాసీల అరుదైన పూజా విధానాలతో, తీరొక్క మొక్కులతో అబ్బురపరుస్తుంది. గుడి ఉండదు.. గోపురాలు ఉండవు, ధ్వజస్తంభం ఉండదు.. ద్వారపాలకులు ఉండరు, అర్చకులు ఉండరు.. ఆర్జిత సేవలూ ఉండవు. నాలుగు వృత్తాకార గద్దెలపై, నడుమ పాతిన కర్రలే దైవాలకు ప్రతిరూపంగా కనిపిస్తాయి. జాతర వేళ కుంకుమ భరిణెలను ప్రతిష్ఠించినా అవి బయటకు కనిపించవు. మేడారంలో సమ్మక్క, సారలమ్మలు భౌతిక రూపాల్లో దర్శనమివ్వరు. వారు పూర్తి అమూర్తంగా ఉంటారు. జంపన్నవాగులో పుణ్యస్నానం చేసి, గద్దెల వద్దకు వచ్చి 'సల్లంగ సూడు సమ్మక్క తల్లీ..' అని రెండు చేతులెత్తి ప్రార్థించడంతో మొక్కు పూర్తవుతుంది. అక్కడ నిర్వచించలేని ఓ నమ్మకం, విశ్వాసం నిటారుగా నిలబడిన దాఖలా కనిపిస్తుంది. అదొక రహస్య జగత్తు. జాతర ఆద్యంతం అలుముకునే ఉద్విగ్నత ప్రతీ ఒక్కరిని సమ్మోహనుల్ని చేస్తుంది. నిండు పౌర్ణమి వేళ సమ్మక్క, సారలమ్మ రాక, గద్దెలపై కొలువుదీరే ఘట్టాలు మేడారం అటవీప్రాంతాన్ని భక్తిపారవశ్యపు శిఖరాగ్రాన నిలబెడతాయి. తొలిరోజు కన్నెపల్లి నుంచి సారలమ్మను, రెండోరోజు చిలుకలగుట్ట నుంచి సమ్మక్కను గద్దెలపైకి తీసుకువచ్చే ఘట్టాలను ప్రత్యక్షంగా చూడటం జీవితకాల జ్ఞాపకం. ఈ రెండు ఘట్టాలు సాయంత్రం 5 గంటలకు మొదలై రాత్రి 8 గంటల కల్లా పూర్తవుతాయి. ఆ వ్యవధిలో మేడారం భక్తజన సంద్రమై ఉప్పొంగుతుంది. లక్షలాది కోళ్లూ, యాటలూ తలలు తెంచుకొని తల్లులకు రక్తాభిషేకం చేస్తాయి. శివసత్తులు శిగాలూగుతూ అపర వనదేవతలై వీరంగమాడుతారు. తల్లులను తరలించే ఆదివాసీ వడ్డెలను (పూజారులు) తాకడం కోసం దారిపొడవునా జనం పోటెత్తుతారు. తల్లులు గద్దెలపైకి చేరడంతోనే మేడారం... నిండు పున్నమి వెలుగులో దైవక్షేత్రంగా రూపుదాల్చి జేగీయమానమవుతుంది. మొక్కులు ఊపందుకుంటాయి. తల్లుల చెంతకు భక్తులు వెల్లువెత్తుతారు. ఆ సమయంలో గద్దెల ప్రాంగణమే కాదు, మేడారం యావత్తూ అద్భుతమైన కాంతితో ప్రకాశిస్తూ సంభ్రమాశ్చర్యాలను కలిగిస్తుంది. ఆదివాసీల పూజావిధానాలు సామాన్యుల జీవన రీతులకు దగ్గరగా, వారి ఆర్థికస్థాయికి తగినట్టుగా ఉంటాయి. అందుకే సమ్మక్క, సారలమ్మలు



ఆదివాసులకే కాదు, ఆదివాసీయేతరులకూ ఇష్టదైవాలుగా వెలుగొందుతున్నారు. ఎంతో చవక అయిన బెల్లంను బంగారంగా అప్పగించడం, ఒడి బియ్యం పోయడం, చీరసారెలు సమర్పించడం, ఎదురుకోళ్లను ఎగరేయడం, కోళ్లు, యాటలను బలి ఇవ్వడం.. ఇలా అనేకరకాలుగా మొక్కులు చెల్లించుకుంటారు. ఇతర తీర్థయాత్రలతో పోల్చుకుంటే మేడారం యాత్ర ఖర్చు తక్కువ. అందుకే ఇది సామాన్యుల జాతరగా విలసిల్లుతోంది. ఆదివాసులకు పండుగలు, జాతరలు అంటే ఒక వినోదం. తమ రోజువారీ జీవితాల నుంచి ఉపశమనం పొందే ఘట్టం. అందుకే మేడారం జాతర విందూవినోదాల సమాగమంగా సాగుతుంది. మందు, మాంసం లేనిదే పూట గడవదు. ఆటపాటలు లేనిదే జాతర ప్రయాణం పరిపూర్ణం కాదు. దేవతల దర్శనానికి ముందూ తర్వాతా జాతరలో భక్తులకు ఎలాంటి కట్టుబాట్లు ఉండవు. నెలసరిలో ఉన్న మహిళలు, అయిన వాళ్లను కోల్పోయి సుష్టులో ఉన్నవారు సైతం దర్శనం చేసుకుంటారు. ముహూర్తాలు, ఘడియలు, వర్జ్యాలు, అమావాస్యలు, వారాలు ఇక్కడ లెక్కలోకి రావు. దేవతలకు, భక్తులకు మధ్య సంధానకర్తలు ఉండరు. ఈ పద్ధతులే సమస్త జనాన్ని సమ్మక్క, సారలమ్మలకు పరమ భక్తులను చేశాయి. ఏపీ, తెలంగాణ నుంచే కాదు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి కూడా భక్తులు మేడారం బాట పడతారు. కాలం ఎంత మారుతున్నా, ఆధునికత ఎంత చుట్టుముడుతున్నా మేడారం తన అస్తిత్వ మూలాలను చేజార్చుకోలేదు. బ్రాహ్మణీయ విధానాలను చొప్పించే ప్రయత్నాలు జరిగినప్పుడల్లా ఆదివాసీలు వడిసెల రాళ్లలా ఎదురుదాడికి దిగిన సంఘటనలు ఎన్నో. అభివృద్ధికి, విస్తరణకు సహకరిస్తూనే వారు మేడారం జాతర అస్తిత్వాన్ని కాపాడుకుంటున్నారు. ఒకప్పుడు మేడారం రావాలంటే ఎగుడుదిగుడు మట్టిదారుల్లో ఎడ్లబండ్లే శరణ్యం. గత 30 ఏళ్లుగా ఇక్కడ ఎంతో అభివృద్ధి కనిపిస్తోంది. పాలకులు వందల కోట్లు ఖర్చు చేస్తున్నారు. రోడ్డు రవాణా సౌకర్యాలు ఎంతో మెరుగుపడ్డాయి. ఈసారి జాతరకు మేడారం కొత్త రూపును సంతరించుకోవడం విశేషం. రూ.101 కోట్ల వ్యయంతో గద్దెలు, గద్దెల ప్రాంగణం చుట్టూ పాలరాతి మహా ద్వారాలను, వృత్తాకార నిర్మాణాలను పాలకులు ఏర్పాటు చేశారు. ద్వారాలపై ఆదివాసీల గొట్టు, గోత్రాలు, వారి ఆచార వ్యవహారాలకు సంబంధించిన చిత్రాలను శిల్పాలుగా చెక్కించారు. మొన్నటివరకు వనదేవతల గద్దెలు ప్రకృతి ఒడిలో సహజసిద్ధంగా కనిపించేవి. ఇప్పుడు పాలరాతి మహాద్వారాలు, వలయాకార నిర్మాణాల మూలంగా అవి మునుపటి ప్రభను కోల్పోయాయనే అభిప్రాయం ఉన్నా, దేవతలపై భక్తులకున్న అపార విశ్వాసం, నమ్మకం ముందు అవేవీ అడ్డంకిగా కనిపించడం లేదు. మేడారం చరిత్రను శాశ్వతం చేసి, జాతర గొప్పతనాన్ని ప్రపంచానికి చాటడం, వనదేవతల దర్శనాన్ని మరింత సులభం చేయడం కోసమే గద్దెల విస్తరణ, అభివృద్ధిని చేపట్టినట్టు ప్రభుత్వం చెబుతున్న వాదనకు మద్దతు బాగానే ఉంది. మేడారంలో చేపట్టిన అభివృద్ధి పనులకు గుర్తుగా తొలిసారిగా వనదేవతల చెంతన క్యాబినెట్ సమావేశం నిర్వహించి ప్రస్తుత ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. మేడారం.. జనాన్నే కాదు, పాలకులను కూడా కదిలించగల అపూర్వ క్షేత్రం. అందుకే భక్తకోటి సేవలో తరించేందుకు ప్రభుత్వ యంత్రాంగమంతా ఇక్కడే మకాం వేస్తుంది. నాలుగు రోజుల పాటు మారుమూల అడవిపల్లె.. మహానగరమై ప్రకాశిస్తుంది.

# క్రికెట్ మాంత్రికులకు దక్కని గౌరవం!

(పల్లె వెలుగు): అదొక పచ్చని యవ్వన స్మృతి. నేను నా 16వ వసంతంలోకి ప్రవేశించనున్న రోజులవి (మార్చి 1974). బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఒక క్రికెట్ మ్యాచ్‌కు నేను ప్రప్రథమంగా వెళ్లిన శుభ తరుణం కూడా అదే. ఆ నాటినుంచి ఆ క్రీడాంగణంలో క్లబ్‌ల, రాష్ట్రాల, దేశాల జట్ల మధ్య జరిగిన ఎన్నో, ఎన్నెన్నో మ్యాచ్‌లను వీక్షించాను, ఇప్పటికీ చూస్తున్నాను. మరెన్నో ఆనంద క్షణాలను సొంతం చేసుకొంటున్నాను. చిన్నస్వామి స్టేడియం అంత సుందరమైనదేమీ కాదు. సమస్త సదుపాయాలు ఉన్న క్రీడాక్షేత్రం కూడా కాదు. అయినప్పటికీ క్రికెట్‌ను చూడడానికై వెళ్లేందుకు ఇప్పటికీ నేను ఎంతగానో ఇష్టపడే ఆటస్థలమది. నాటికీ నేటికీ నేను కర్ణాటక రంజీ ట్రోఫీ టీమ్‌కు ప్రగాఢ అభిమానిని. మరి ఆ టీమ్ సొంత క్రీడాస్థలి చిన్నస్వామి స్టేడియమే. ఈ సుప్రసిద్ధ స్టేడియం ఉనికిలోకి రావడానికి ప్రధాన కారకుడు అయిన వ్యక్తి పేరిట ఆ క్రీడాంగణానికి పేరు పెట్టారు. ఆ ఉదాత్తుడు ఎమ్. చిన్నస్వామి. వృత్తిరీత్యా న్యాయవాది. ప్రవృత్తి రీత్యా క్రికెట్ పిపాసువు. ఒక గొప్ప, ఆదర్శప్రాయ క్రికెట్ నిర్వాహకుడు. అవినీతి అంటని, ఆశ్రిత పక్షపాతం లేని సజ్జనుడు.



క్రికెట్‌ను శ్వాసించడమే ఆయన జీవితం; అందునా కర్ణాటక క్రికెట్‌ను ఘనంగా నిలిపేందుకు జీవితాన్ని అంకితం చేసిన చరితార్థుడు. 1960వ దశకం తొలినాళ్ల నుంచి కర్ణాటక (అప్పట్లో దీనిని మైసూరు రాష్ట్రంగా వ్యవహరించేవారు), చిన్నస్వామి పర్యవేక్షణలోనే ఆ స్టేడియం నిర్మాణమయింది. గుజరాత్ స్టేట్ క్రికెట్ అసోసియేషన్ సొంత స్టేడియంకు నరేంద్ర మోదీ పేరు పెట్టారు! ఎటువంటి మినహాయింపు లేకుండా గర్హించాల్సిన విషయమది. అదలా ఈ గౌరవానికి ఆ సౌజన్యుడు పూర్తిగా అర్హుడు. అయితే ఈ స్టేడియంలో ప్రేక్షకులు కూర్చునే వివిధ మెట్ల వరుసల నిర్మాణాలకు కర్ణాటకకు పేరు ప్రఖ్యాతులు సమకూర్చిన విఖ్యాత క్రికెటర్ల పేర్లు ఇప్పటికీ పెట్టకపోవడం అమితాశ్చర్యం కలిగిస్తోంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలోని ప్రేక్షకుల గ్యాలరీలకు సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్, విజయ్ మర్చంట్, వినూ మన్కడ్ మొదలైన వారిపేర్లు పెట్టారు. అలాగే ఢిల్లీలోని ఫిరోజ్ షా కోట్లా మైదానం (ఇటీవల దీనికి ఒక రాజకీయవేత్త పేరు పెట్టడం విచారకరం)లోని ప్రేక్షకుల గ్యాలరీలకు బిషన్ సింగ్ బేడీ, మొహిందర్ అమర్‌నాథ్, వీరేంద్ర సెహ్వాగ్ మొదలైన ప్రతిభాన్విత క్రికెటర్ల పేర్లు పెట్టారు. ఇలా మన దేశంలోనే కాదు, క్రికెట్ ఆడే ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వెస్టిండీస్ మొదలైన దేశాలలోని సుప్రసిద్ధ స్టేడియాలలోని ప్రేక్షకుల గ్యాలరీలకు తమ తమ మహోన్నత క్రికెటర్ల పేర్లు పెట్టి వారిని గౌరవించుకుంటున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguews9@gmail.com